ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం
జనవరి 3
2018
12 పేజీలు

మళ్లీ తోళ్ల పరిశ్రమ..!



ప్రభుత్వం చక చక ఏర్పాట్లు
537ఎకరాలు, రూ.282 కోట్లు
కాలుష్యరహితమని ప్రచారం
ఉద్యమానికి సిద్ధంగా ప్రజలు

కాలుష్య పరిశ్రమలు తమకొద్దంటూ ప్రజలు ఓ వైపు అందోళన చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఏర్పాటుకు చక చక ముందుకు సాగిపోతున్నాయి. కోట మండలం, కొత్తపట్నం గ్రామంలో 537 ఎకరాల్లో రూ.282 కోట్లతో మెగా లెదర్ పార్క్ ఏర్పాటు (తోళ్ల) చేయనుంది. కొద్ది రోజులుగా స్తబ్ధతగా ఉన్న ఈ పరిశ్రమ ఏర్పాటుకు ఇప్పుడు అదికారులు స్పీడ్ పెంచారు. గతంలో జరిగిన ప్రజాభిప్రాయసేకరణలో అధికారులపై ప్రజలు దాడిచేసిన విషయం తెలిసిందే. కాలుష్య పరిశ్రమలు ఏర్పాటుచేయమని ప్రజా ప్రతినిధులు ప్రకటించినా ఇప్పుడు దీనిని నెలకొల్పడానికి సన్నాహాలు చేస్తుంది. దీనిపై ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

పచ్చని పొలాలు, ప్రకృతి అందాలతో కళ కళలాడే సింహపురి ఇప్పుడు కాలుష్య పరిశ్రమలు కళాహీనంగా మారుతున్నాయి. ప్రజా పోరాటం ఫలితంగానే కాలుష్య పరిశ్రమలు తగ్గాయని చెప్పొచ్చు. ఆసియాలోనే ఏక్కడా లేని విధంగా సముద్రతీర ప్రాంతంలో ధర్మల్ ఫవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ప్రజలు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 33వేల మెగావాల్ట్ ధర్మల్ విదుత్ ఉత్పత్తికి 29 పరిశ్రమల కోసం అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో సిపిఎం, టిడిపి, సిపిఐ, జెవివి, ఇతర ప్రజా సంఘాలు ఆందోళన బాట పట్టాయి. ప్రజాభిప్రాయసేకరణ సమయంలోనూ తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ స్పీడ్ కాస్త తగ్గిందనే చెప్పాలి. ఆపార్టీ దీనిని నిలుపుదల చేయకపోయినా ప్రజావ్యతిరేకత కారణంగా ఆయా సంస్థల యాజమాన్యం, ప్రభుత్వం కొత్త ధర్మల్ ప్రాజెక్టులు ఏర్పాటుచేయడానికి ముందుకురాలేదనే చెప్పాలి. సుమారు 30 వేల ఎకరాల భూములు పరిశ్రమల కోసం తీసుకున్నారు. ఇప్పుడు ఆ భూములు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. పరిశ్రమలు ఏర్పాటుచేయని వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటామని ఇప్పటికి మూడు సార్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కరి నుంచి ఎకరా కూడా వెనక్కి తీసుకోలేదు.కృష్ణపట్నం పోర్టు కేంద్రంగా అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే ఎనిమిది పామాయిల్ పరిశ్రమలు ఏర్పాటుచేశారు. పరిశ్రమల పేరుతో కాలుష్య ప్యాక్టరీలు ఏర్పాటుచేసి జిల్లా ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని, పర్యవరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అలాంటి పరిశ్రమలు రావనే ప్రజలు భావిస్తున్నారు.ప్రభుత్వం మాత్రం కొత్త

మిగతా 4లో

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-వెంకటాచలం

సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర వ్యసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సర్వేపల్లిలో మంగళవారం జరిగిన ఐదవ విడత 'జన్మభూమి మాఊరు' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా అది లెక్క చేయకుండా ప్రజా సంక్షేమం కోసం చెప్పలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. .ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చొరవతో సర్వేపల్లి నియోజక వర్గం జిల్లాలో అభివృద్ధి పథంలో ముందజలో ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలన్నీ ప్రజలకు చేరువ కావాల్సి ఉందన్నారు. అందుకు అధికారులు ప్రజాప్రతినిదులు కృషి చేయాలన్నారు.ప్రజలకు పథకాలు చేరువ కావలనే ఉద్దేశంతో జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా అధికారుల ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించేందకు సిఎం చంద్రబాబు నాయుడు కార్యక్రమం చేపట్టామన్నారు.గ్రామాల్లో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి ఈప్రభుత్వం లోనే జరిగిందని తెలిపారు.ప్రజలు ఒక్క రూపాయ చెల్లించకుండా ప్రజల తరపున ప్రభుత్వం రూ.250 కోట్లు

మిగతా 4లో

నాలుగు ఇళ్లలో చోరీ 73సవర్ల బంగారం అపహరణ

3

వైద్యరంగానికి రాజకీయ రంగు

సి.ఎస్.లో

పేదలకు భూములు పంచాలని వినతి

12లో

క్యాన్సర్ వైద్యకేంద్రం ఏర్పాటుకు కేటాయించిన

నిధులను తరలించొద్దు



ధర్నా చేస్తున్న సిపిఎం రూరల్ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు , తదితరులు

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

ప్రభుత్వాస్పత్రి ఆవరణలో క్యాన్సర్ వైద్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.45 కోట్ల నిధులు విశాఖపట్నం తరలించొద్దని సిపిఎం రూరల్ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యాన ప్రభుత్వ సరజనాస్పత్రి ఎదుట మగళవారం ధర్నా చేపట్టారు. ఆపార్టీ నాయకులు అరిగెల రమమ్మ ఆందోళనకు అధ్యక్షత వహించారు. ధర్నానుద్దేశించి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరులోనే క్యాన్సర్ వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. సిటీస్కాన్, ఎంఆర్ఐ, పిఇటి స్కాన్ తదితర అధునాతన పరికరాలు ఏర్పాటుచేయడంతో పటు రేడియోథెరఫీ, వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్రం ఏర్పాటుకు కేటాయించిన నిధులు విశాఖపట్నం తరలించే ప్రయత్నం విరమించుకోవాలని కోరారు. కలెక్టరు ముత్యాలరాజు, మంత్రులు పి. నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి అల్లాడి గోపాల్, భవన నిర్మాణ సంఘం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు ఒంగోలు సుధీర్,

మిగతా 4లో

నేడు తోటపల్లిలో ఎంఎల్ఏ పల్లెనిద్ర

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నేడు మండలంలోని తోటపల్లి పంచాయతీలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటారని పార్టీ కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగించే నిమిత్తం మంగళవారం ఆయన మండలంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో ఎమ్మెల్యే గోవర్ధన్‌రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు పాల్గొని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొదలకూరు

సర్వేపల్లి జోన్ కనుపూరు ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ టోర్నమెంట్ పోటీల్లో మహమ్మదాపురం పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఈ గ్రిగ్స్ పోటీల్లో సీనియర్ బాలుర విభాగంలో పుట్‌బాల్, హాకీ విన్నర్స్‌గా జూనియర్ విభాగంలో పుట్‌బాల్ విన్నర్స్‌గా పోటీలో విజయం సాధించారు. సీనియర్ బాలికలు వాలీబాల్‌లో రన్నర్స్‌గా నిలిచారు. జూనియర్ బాలుర విభాగంలో జి.హరికృష్ణ వ్యక్తిగతంగా ఛాంపియన్‌గా సత్తా చాటారు. యు.గణేష్ 1500 మీటర్ల పరుగుపందెంలో రజత పతకం, రోజా రాణి 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో రజత పతకాలను కైవసం చేసుకున్నారు. ఈపతకాలను సాధించిన విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో అభినందనసభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిశేషారెడ్డి, పిడి వి.కె.విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు సాయం అందజేత

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలోని నావూరుపల్లి గ్రామంలో సోమవారం అలుపూరు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందాడు. అంత్యక్రియలకు ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి, వెలుగు సిబ్బంది యాదవతి రూ.అయిదువేలు అందజేశారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి రూ. అయిదు వేల నగదును కుటుంబసభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో నావూరుపల్లి సర్పంచి అరుణప్రసాద్, టిడిపి నాయకులు టి.మస్తాన్‌బాబు, జి.మాలకొండయ్య, ఎ.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

రోడ్డులో గ్రావెల్ వేయాలని వినతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

స్థానిక దళిత వాడ నుంచి శ్మశానికి గ్రావెల్ తోలిస్తానని ఓ రైతు ఆదారిలో ఉన్న మట్టి తోలుకున్నారు.టిడిపి ఇంటింటి కార్యక్రమంలో ఆ గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు ఎంఎల్ఎకు విన్నయించుకున్నారు. గ్రావెల్ తోలిస్తామన్న ఆమాటను రైతు నిలబెట్టుకోలేదని మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందించారు. గతంలో గ్రావెల్‌తోలిసామని చెప్పిన పోలంరెడ్డి యింతవరకు గ్రావెల్‌తోలించలేదని స్థానిక దళితవాడకు చెందిన ఈదూరు బాలవేమయ్య పోలంరెడ్డికి వనతిపత్రం అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈసంఘటన మండలంలోని వరిగొండలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. వరకవిపూడి గ్రామానికి చెందిన పల్లం విజయకుమార్ బైక్‌లో నెల్లూరు వెళుతున్నాడు, తోటపల్లిగూడూరు-వరిగొండ గ్రామాల మధ్య బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడింది. ఈ సంఘటనలో విజయకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ యువకుడిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు.

పలుచోట్ల 'జన్మభూమి- మాఊరు'



తోటపల్లి గూడూరులో

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఇస్కపాళెం పంచాయతీలో ఎంపిడిఒ కన్నం హేమలత, తోటపల్లి పంచాయతీలో తహశీల్దార్ పుల్లయ్యలు జన్మభూమి సభలను నిర్వహించారు. తొలుత ప్రజల చేత ముఖ్యమంత్రి ప్రతిజ్ఞన చేయించారు. జన్మభూమి గ్రామ సభలకు హాజరైన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. భారీ సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలతో జన్మభూమి గ్రామసభలు కళకళలాడాయి. జన్మభూమి గ్రామ సభలకు హాజరైన ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. జన్మభూమి గ్రామసభలలో కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు, గిరిజనులకు అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్న ప్రచారం జరిగింది. దాంతో సంక్షేమ పథకాలు పొందవచ్చున్న గంపెడాశలతో ప్రజలు గ్రామసభలకు ఎంతో ఆసక్తితో హాజరయ్యారు. ముమ్మరంగా జరుగుతోన్న వ్యవసాయ కూలి పనులను సైతం వదులుకొని నిరుపేదల జన్మభూమి గ్రామసభలకు హాజరయ్యారు. జన్మభూమి గ్రామ సభలకు హాజరైన ప్రజలను ఆత్మగౌరవ దీక్షల ర్యాలీకి పురమాయించడం గమనార్హం. ఏదేమైనా సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తారన్న గంపెడాశలతో జన్మభూమి గ్రామసభలకు హాజరైన ప్రజలు నిరాశకు గురికావడం విచారకరం.

గ్రామ సభలకు అందని ఆహ్వానం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదే కార్యక్రమాల సాక్షిగా జన్మభూమి కమిటీ సభ్యులకు తీవ్ర అవమానం ఎదురైంది. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలకు మండల జన్మభూమి కమిటీలకు అధికారుల నుంచి ఆహ్వానం అందకపోవడమే అందుకు కారణం. ప్రభుత్వం ఈ నెల 2నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ మేరకు మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో నిర్వహించే జన్మభూమి-మా ఊరు గ్రామ సభల తేదీలను ఖరారు చేశారు. అధికారులు మండల జన్మభూమి కమిటీ సభ్యుల సమక్షంలో జన్మభూమి గ్రామ సభల తేదీలను ఖరారు చేయాల్సి ఉంది.జన్మభూమి కమిటీలతో నిమిత్తం లేకుండానే అధికారులు జన్మభూమి గ్రామ సభల తేదీలను ఖరారు చేయడం గమనార్హం. గ్రామ సభలకు తమను ఆహ్వానించకపోవడంపై కమిటీ సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాల్సి ఉంది. అందుకు భిన్నంగా ఈ సంక్షేమ పథకాలు కేవలం పచ్చ చొక్కాలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీల పనితీరులపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ప్రభావం ప్రభుత్వంపై పడింది. దీంతో తేరుకున్న ప్రభుత్వం జన్మభూమి కమిటీలకు ప్రాధాన్యతను తగ్గించే చర్యలు ప్రారంభించింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందు కోసం ఇటీవల ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది, ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాలలో జన్మభూమి కమిటీలకు ప్రభుత్వం ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు గ్రామ సభలకు జన్మభూమి కమిటీలకు ఆహ్వానం అందలేదు. ఏదేమైనా గ్రామ సభలకు మండల కమిటీలను ఆహ్వానించకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



ముత్తుకూరు

జన్మభూమి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే పశువైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు భరత్ రమేష్ రైతులను కోరారు. మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం మల్లూరులో జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ జిల్లాలో 118 పశువైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భం దాల్చని పశువులకు ఈసందర్భంగా ప్రత్యేక చికిత్సలు చేస్తున్నామన్నారు. గర్భధారణ, చూలు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. దూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను తాగిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహనా సదస్సులను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు.పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.రైతుల నెలసరి ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రైతులకోసం ప్రభుత్వం అనేక రకాల ఆదాయ వనరులను ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ పశుగ్రాస



మాట్లాడుతున్న ఎంఎల్ఏ పోలంరెడ్డి

క్షేత్రాలను ఏర్పాటు చేసుకొనేలా, అలాగేమెగా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయుట, క్షీర సాగర సునందిని పథకం కింద పశువులకు అవసరమైన ఆహారాన్ని అందించడం, మనకోడి పథకాలను వివరించారు.కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సోమయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సందేశాన్ని అడ్డుకొన్న గ్రామస్తులు

ఎక్కడో ఏదో చేశారు సరే ఇక్కడ తమకు, తమ గ్రామానికి ఏమిచేశారో తెలపాలంటూ ఇఒపిఆర్‌డి చదువుతున్న ముఖ్యమంత్రి సందేశాన్ని అడ్డుకొన్న సంఘటన మంగళవారం మండలంలోని డమ్మాయిపాళెం,మల్లూరు పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు సభలో చోటు చేసుకొంది. డమ్మాయపాళెం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగింది. సభలో ఇఒపిఆర్‌డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదువుతుండగా సభలో ఉన్న గ్రామస్తుడు రాష్ట్రంలో ఎక్కడో ఏదో అభివృద్ధిచేశామని చెబుతున్నారు, ఈగ్రామంలో ఏమి చేశారో చెప్పండి అంటూ సందేశానికి అడ్డుతగిలాడు. వెంటనేమరి కొందరు గ్రామస్తులు లేచి గ్రామంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచ్,ఎంపిటిసి సభ్యులకు వారిని ఓట్లేసి ఎన్నుకొన్న వారికి ఒక్క శాశ్వత గృహంగాని, ఒకరికైనా వివిధ కార్పొరేషన్ల రుణాలుగాని,ఫించన్‌గాని ఇచ్చే అధికారంలేకుండా చేశారు. జన్మభూమి కమిటీ చెప్పినవారికే ఆ అధికారాన్ని ఎలా ఇస్తారంటూ అధికారులను ప్రశ్నించారు. పింఛన్ల పంపిణీ ఉదయాన్నే సభ ఇవ్వకపోవడంతో మధ్నాహ్నం 3గంటలకు సిఎం నేరుగా జన్మభూమి గ్రామసభల్లో తన సందేశాన్ని వినిపిస్తాడంటూ అప్పటి వరకు వృద్ధులకు ఫించన్లు పంపిణీ చేయలేదు. సభకు వచ్చిన వృద్ధులు మధ్నాహ్నం భోజనానికి అనేక అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భరత్‌రమేష్, జన్మభూమి ప్రత్యేకాధికారి డి. సోమయ్య, ఎంపిడిఒ జి. వెంకటేశ్వర్లు, తహశీల్దార్ చెన్నయ్య, ఇఒపిఆర్‌డి. చెంచుకృష్ణయ్య, పాముల సుజాత, ఎంపిటిసి సభ్యులు దువ్వూరు సుజాత, వైసిపి నాయకులు పాముల శీనయ్య, స్థానిక వైసిపి నాయకులు,మల్లూరులో వైసిపి నాయకులు రంగనాధ్, జన్మభూమి కమిటీసభ్యులు వేల్పుల మణికృష్ణ పాల్గొన్నారు.

ఇందుకూరుపేట

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని కోవూరు శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఇందుకూరుపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ పెట్టిన చంద్రన్న భీమా పథకం నిరుపేదలకు భరోసాగా నిలుస్తుందన్నారు. భారత దేశంలో ఏరాష్ట్రంలో చేయని విదంగా ఈ పథకం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. ప్రమాదంలో మృతిచెందిన పేదవారికి ఆర్ధిక సాయం అందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా పేదవాడు ఆకలితో అల్లాడి పోకూడదని రూ,1 కిలోబియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో రాష్ర మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్‌నాయక్ మాట్లాడుతూ సన్న, చిన్న మత్యకార రైతులకు అనేక రాయతీల గురించి సభలో ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ మధు సూదన్‌రావు, గ్రామ సర్పంచ్ పెండెం రాజేశ్వరి, మండల టిడిపి నాయకులు వీరేంద్ర, మాదాల రమేష్ నాయుడు, దేవిరెడ్డి రవీంద్రరెడ్డి, రాంప్రసాద్, ఈదూరు చెన్నయ్య, చంద్రశేఖర్, ఆవుల కిష్టయ్య, మండల విద్యాశాఖ అధికారి పుల్చి శ్రీహరిబాబు, దేవాలయ చైర్మెన్ సురేష్‌నాయుడు పాల్గొన్నారు.

సభ్యులు బహిష్కరణ

మండలంలోని డేవిస్‌పేట పంచాయతీకి చెందిన జన్మభూమి సభ్యులు తోలిరోజు జన్మభూమి కార్యక్రమానికి బయ్‌కాట్ చేశారని జన్మభూమి కమిటి కార్యదర్శి పేడూరు ఆదిశేష్యయ్య తెలిపారు. మంగళవారం తొలి జన్మభూమి కార్యక్రమానికి జన్మభూమి సభ్యులకు ఆహ్వానం అందించకుండా జన్మభూమి నిర్వహించడంపై తాము అలక వహించి బాయ్‌కాట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని బహిష్కరించినట్లుగా మాజీ సర్పంచి పేడూరు ఆదిశేష్యయ్య తెలిపారు.

దోపిడీ దొంగల బీభత్సం

నాలుగిళ్ళలో చోరీ, రూ. 5 లక్షలు పైగా నగదు, 73 సవర్ల బంగారు ఆభరణాలు అపహరణ



క్లూస్‌టీం పరిశీలన

ప్రజాశక్తి - మనుబోలు

మనుబోలులో దోపిడీ దొంగలు సోమవారం రాత్రి బీభత్సం సృష్టించారు. వరుసగా నాలుగిళ్ళలో చోరీలకు పాల్పడ్డారు. రూ.5 లక్షలపైగా నగదు, 73 సవర్ల బంగారు ఆభరణాలు 50 వేల విలువైన వెండి వస్తువులను అపహరించుకుపోయారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బొమ్మిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యులు ఇంటితలుపులు వేసి వేరొక గదిలో నిద్రిస్తున్నారు. గుర్తు తెలియని దుండగులు తలుపులు పగుల గొట్టి అధునాతన పరికరాలతో బీరువాలను తెరచి అందులోని రూ.2.35లక్షల నగదు 50 సవర్ల బంగారు ఆభరణాలను దోచుకెళ్ళారు. ఆ ఇంటి పక్కన ఉన్న బొమ్మిరెడ్డి రామసుబ్బారెడ్డి ఇంటిలో దొంగలు చొరబడ్డారు. రామ సుబ్బారెడ్డి కుటుంబీకులు కూడా వేరొక గదిలో నిద్రిస్తున్నారు. వారిని బయటకు రానీయకుండా బయట నుంచి గదికి గొళ్లెం పెట్టారు. బీరువాను గడ్డపార, కత్తులతో తెరచారు. 3 సవర్ల బంగారు ఆభరణాలు రూ.15 వేల నగదును ఎత్తుకెళ్ళారు. బొమ్మిరెడ్డి మధురెడ్డి కుటుంబం నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు ఇంటికి తాళం వేసి నెల్లూరుకు వెళ్లారు. దోపిడి దొంగలు తాళాలను చాకచక్యంగా తెరచి బీరువాలోని 2. 50 లక్షల నగదు, 20 సవర్ల బంగారు 50 వేలు విలువైన వెండి వస్తువులను ఎత్తుకెళ్ళారు. స్థానిక హరిజన వాడలో వెంకయ్య ఇంటిలో ఇదే తరహాలో దొంగలు చొరబడ్డారు. 10 వేల నగదు ఎత్తుకెళ్ళినట్లు బాధితులు తెలిపారు. అర్ధరాత్రి 2. 30 గంటల ప్రాంతంలోనే దొంగతనాలు జరిగినట్లు తెలుస్తోంది. మొత్తం 5 లక్షల నగదు, 73 సవర్ల బంగారు 50 వేల వెండి వస్తువులు చోరీకి గురయ్యాయి. ఇంత మొత్తంలోచోరీ జరగడంతో మనుబోలు జనం కలవరపడుతున్నారు. ఒకవైపు పోలీస్ గస్తీ తిరుగుతున్నా చోరీలు జరగడంపై పలు విమర్శలు వస్తున్నాయి. సంఘటనా స్థలానికి డిఎస్పీ రాంబాబు, సిఐ అక్కేశ్వరరావు, పట్టణ సిఐ సుబ్బారావు, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డిలు పరిశీలించారు.

క్లూస్ టీం రాక

మూడిళ్లలో జరిగిన దొంగతనాలపై ఎస్ఐ సమాచారం ఇవ్వడంతో క్లూస్‌టీం వచ్చి వేలిముద్రలు ఇతర ఆధారాలను సేకరించారు. మధుసూదన్‌రెడ్డి ఇంటి వరండాలో కాలి వేలిముద్రలు కూడా పడి ఉండడంతో వాటిని కూడా సేకరించారు.

త్వరలో పట్టుకుంటాం

దోపిడీ దొంగలను త్వరలో పట్టుకుంటామని డిఎస్పీ రాంబాబు తెలిపారు. మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఎవరైనా ఇళ్ళకు తాళాలు వేసి వెళితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వేలిముద్రలను సేకరించి పాతనేరస్థుల వేలిముద్రలతో పోల్చి చూసి విచారణ చేస్తామన్నారు. కొత్త వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. ఆయన వెంట సిఐ సుబ్బారావు, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.



సంఘటన స్థలంలో విచారిస్తున్న డిఎస్‌పి రాంబాబు



పోలీస్‌స్టేషన్ వద్ద వైసిపి కార్యకర్తల నిరసన

ఫ్లెక్సీలు చించేశారని ఫిర్యాదు

కోట : ఫ్లెక్సీలు చించేశారని కోట మండలం అల్లంపాడుకు చెందిన వైసిపి నాయకులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా వైసిపి నాయకులు గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను మరో వర్గానికి చెందిన వారు చించేశారు. వైసిపిలోనే రెండు వర్గాలున్నాయి. వర్గవిబేధాలతో దీనికి పాల్పడ్డారు. దాంతో డిసెంబరు 31వతేదీ రాత్రి ఒక గ్రూపు నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్‌స్టేషన్ ఆవరణలో బైఠాయించారు. విచారించి చర్యలు తీసుకుంటామని సిఐ సత్యన్నారాయణ హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

నిత్యం దాడులతో వ్యాపారుల హడల్

ప్రజాశక్తి-వెంకటగిరి


జిఎస్‌టి పేరుతో వాణిజ్యపన్నుల అధికారులు నిత్యం దాడులు చేస్తుండటంతో చిరువ్యాపారులు దుకాణాలు మూసివేస్తున్నారు. వారం రోజుల క్రితం దాడులు చేసి వేలాది రూపాయలు జరిమానా విధించారు. మంగళవారం హఠాత్తుగా మరల మరోసారి దాడులు చేయడంతో వ్యాపారులు దుకాణాలను మూసి వేశారు. వేలాది రూపాయలు అద్దెలు కట్టి దుకాణాలు నిర్వహించడమే కష్టంగా మారుతోందని ఓ వ్యాపారి తెలిపాడు. దీనికి దాడులు తోడుకావడంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడిందని అన్నాడు. పెద్దనోట్ల రద్దు నుండి నేటి వరకు కూడా తాము కోలుకోలేదని వ్యాపారులు చెబుతున్నారు. రూ.20వేలు రూ. 30వేలు రూపాయిలు జరిమాను విధించి మూడునెలల వ్యాపారానికి ఒకేసారి పన్ను చెల్లించాలని చెబుతున్నారు. దాంతో వ్యాపారుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక లక్షలాది రూపాయిలు అప్పులు చేసి వ్యాపారాలు చేసుకుంటుంటే ప్రభుత్వం మాపై కనికరించకుండా జిఎస్‌టి పేరుతో దాడులు చేయడం సరైన పద్ధతి కాదని మరో వ్యాపారి ఆవేదన వ్యక్తం చేశాడు. దాడుల నుంచి కాపాడాలని వ్యాపారులు కోరుతున్నారు.



ఇంజినీర్ల డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గూడూరు

ఎపి పిఆర్ డిప్లొమా ఇంజనీర్ల డైరీని సోమవారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. గూడూరుకు చెందిన ఎపి పిఆర్ డిప్లొమో ఇంజనీర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



బావిలో మృతదేహం

ప్రజాశక్తి - గూడూరు

గూడూరు రైల్వే స్టేషన్ ఆవరణలోని బావిలో యువకుడు మృతదేహం వేలాడుతూ కన్పించింది. ఈ సంఘటన మంగళవారం వెలుగుచూసింది. కడపజిల్లా రాయచోటికి చెందిన సుమారు 32 ఏళ్ళ వెంకటరమణయ్య బావిలోని గ్రిల్స్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహం కాళ్ళ నుంచి తలవరకు మునిగిపోవడంతో ఎవరూ గుర్తించలేదు. మంగళవారం ఈ విషయాన్ని కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. వెంకటరమణయ్య రైల్వేస్టేషన్‌లో దినపత్రికలు విక్రయించి బతుకీడ్చేవాడని స్థానికులు చెబుతున్నారు. బావిలోనీటిని స్టేషన్‌లో ప్రయాణికులకు సరఫరా చేసినట్లు పుకార్లు వ్యాపించడంతో అందరూ ఉలిక్కిపడ్డారు. మృతదేహం ఉన్న నీటిని అందరూ తాగినట్లు భావించారు. ఆ నీటిని సరఫరా చేయలేదని అధికారులు చెప్తున్నారు.

'మినరల్' దోపిడీ

గూడూరురూరల్: హోటళ్లలో నీటి దందా కొనసాగుతోంది. భోజనం, టిఫిన్ తినేందుకు వెళుతున్నవారికి ఉచితంగా నీళ్లు ఇవ్వాల్సి ఉంది. అయితే యజమానులు పట్టించుకోవడం లేదు. మినరల్ వాటర్ కావాలంటే అదనంగా వసూలు చేస్తున్నారు. నిబంధనల మేరకు భోజనం, టిఫిన్ తినేవారికి హెూటల్ యజమానులు ఉచితంగా నీళ్ళు ఇవ్వాల్సి ఉంది. చాలా మంది దీనికి నగదు వసూలు చేస్తున్నారు . లూజ్ వాటర్ 5 రూపాయలు బాటిల్ వాటర్ 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ నీటి దందాను అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమవుతున్నారు. దీంతో హోటళ్లకు వెళ్లేవారు నీటికోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలోనే పెద్ద హెూటళ్ళు 50 కిపైగా ఉండగా చిన్న చిన్న హెూటళ్ళు 200 వరకు ఉంటాయి. వీటిలో 10 శాతం హోటళ్లలో మాత్రమే నాణ్యమైన నీరు ఇస్తున్నా రు. మిగిలిన హోట ళ్ళలో సాధారణ నీటినే ఇస్తున్నారు. ఆహార తనిఖీ అధికారి తనిఖీలు లేకపోవడంతో హెూటల్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వినియోగదారుల హక్కు చట్టం ప్రకారం భోజనం, టిఫిన్ చేసినా స్వచ్ఛమైన నీటిని ఇవ్వాల్సిన బాధ్యత హెూటల్ యజమానులకు ఉంది.

చెక్‌డ్యాంల కోసం రోడ్డెక్కిన రైతులు



ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

దొరవారిసత్రం : చెక్‌డ్యాంలు నిర్మించాలని కోరుతూ మంగళవారం రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సంఘటన దొరవారిసత్రం మండలం మీజూరు వద్ద జరిగింది. పులికాట్ ఉప్పుకాలువ పై కొన్నేళ్ల క్రితం నాలుగు చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి. ఒక దానికి రూ.8లక్షలు మంజూరయ్యాయి. కాంట్రాక్టరు పనులు ప్రారంభించ లేదు. మూడింటికి రూ.1.36కోట్లు మంజూరయ్యాయి. అయితే ఇంతవరకు టెండర్లు పిలవలేదు. త్వరలో పనులు చేపట్టాలని కోరుతూ రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఏలికాడు-మీజూరు మధ్యలో వాటిని నిర్మించాలని రైతులు కోరారు. వాటి నిర్మాణం పూర్తయితే సుమారు 800 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని రైతులు తెలిపారు. రోడ్డుపై బైఠాయించడంతో మీజూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులను జన్మభూమి కార్యక్రమానికి రాకుండా అడ్డుకోవాలని రైతులు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న జెడ్‌పిటిసి ముప్పాళ్ల విజేత, మండల టిడిపి అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి రైతుల వద్దకు చేరుకుని వారితో చర్చించారు. నిధులు మంజూరై ఉన్నాయని, త్వరలోనే చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



క్యాన్సర్ వైద్యకేంద్రం ఏర్పాటుకు కేటాయించిన నిధులను తరలించొద్దు

మొదటిపేజీ తరువాయి

ఎస్ఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి ఎస్కె షారుఖ్ ఖాన్ తదితరులు మాట్లాడుతూ క్యాన్సర్ వైద్యకేంద్రం నెల్లూరు నుంచి తరలిపోకుండా పోరాటం చేస్తామని ప్రకటించారు. అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవిప్రభుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కె. పిచ్చయ్య, అవాజ్ రూరల్ కార్యదర్శి ఎస్కె జిలానీ, సిఐటియు నాయకులు బషీర్, ఎస్ఎం బాషా, ఎస్డి రఫీ, ఎస్కె షంషాద్, డి సంపత్, ఎండి అజీజ్, కె.కుమార్, బి.కృష్ణ నాయకులు బి. నాగేశ్వరరావు, జె.తిరుపాలు, పి.వెంకటేశ్వర్లు, ఎన్.మాలకొండయ్య, పి.శ్రీనివాసులు, ఎం.గురవయ్య, ఎస్కె రియాజ్ భాషా, జె. లావణ్య ఎస్కె జహీరా బేగం, ఆర్.విరావు పాల్గొన్నారు.


అర్జీలు తీసుకుంటున్నా కలెక్టర్

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

మొదటిపేజీ తరువాయి

బీమా ప్రీమియం చెల్లించారన్నారు. దాంతో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుంన్నారు.తాను అధికారుంలో ఉన్నా లేకున్న నీటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా రైతులను ఆదుకున్నామని తెలిపారు.ఎకరా కూడా ఎండకుండా 6లక్షల ఎకరాలు పండాలన్నారు. రైతులు నీటిని వృథాచేయ కుండా ఆరుతడులు పెట్టాలని తెలిపారు. మండలానికి అర్బన్ కింద రూ. 115 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటితో ముందు విడతగా 11గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాజకీయాల కతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుం దన్నారు. అనంతరం కలెక్టర్ రేవు ముత్యాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఇచ్చిన ప్రతి అర్జీకి జవాబుదారి ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి పది రోజుల పాటు ప్రత్యేకాధికారి ఉంటారని తెలిపారు. ప్రజలు వారి సమస్యలు అధికారికి తెలియజేసి సమస్యలు పరిష్కరిం చుఎ కోవచ్చునని తెలి పారు. మంత్రి కోటి రూ.68 లక్షలతో నిర్మస్తున్న జోసఫ్‌పేట తారురోడ్డు, రూ.90 లక్షలతో నిర్మిస్తున్న నీళ్ల ట్యాంకులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కిలారి వెంకట స్వామినాయుడు, సర్వేపల్లి నియోజక వర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి, ఆర్డిఓ హరిత, ఎస్సి, కాపు, కార్పొరేషన్, ఐటిడిపిఓ, ఇడి రోజ్‌మండ్, వెంకటస్వామి, కమలకుమారి, సర్వేపల్లి నియోజవర్గ పార్టీ అధ్యక్షులు, నీటి సంఘ అధ్యక్షులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ తోళ్ల పరిశ్రమ ఏర్పాటు..!

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలకు ఉత్సాహం చూపుతోంది. అందులో ప్రజల ఆరోగ్య, పర్యావరణ, కాలుష్యం ఇతర విషయాలను పట్టించు కోవడం లేదు.

మళ్లీ తెరపైకి లెదర్ పార్క్..!

అత్యంత ప్రమాదకరమైన కాలుష్యం వెదజల్లే పరిశ్రమగా ప్రజలు భయపడుతోన్న మెగా లెదర్ పార్క్‌ను అధికారులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఇప్పటికే కోట మండలం కొత్తపట్నం గ్రామంలో ఈ పరిశ్రమ ఏర్పాటుకోసం సుమారు 537 ఎకరాలు సేకరించారు. రెండేళ్ల క్రితం ఈ పరిశ్రమ ఏర్పాటుకోసం అధికారులు ఆ గ్రామంలో ప్రజాభిప్రాయం సేకరణ ఏర్పాటు చేశారు. ఆగ్రహించిన మహిళలు కలెక్టర్‌పై తిరగబడ్డారు. మా ప్రాణాలు బలిగొనే పరిశ్రమలు 'మా కొద్దంటూ' నినదించారు. ప్రజాగ్రహంతో ఇప్పటి వరకు ప్రభుత్వం ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి సాహసించలేదు. ఆరోజు జరిగిన ప్రజాభి .ప్రాయం సేకరణలో ప్రజలందరూ ఈ పరిశ్రమ వద్దని ముక్తకంఠంతో తెలిపారు. తాజాగా ఈ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి అధికారులు చాపకింద నీరులా పనులు చేస్తున్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ ఈ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ పరిశ్రమ వలన పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారని, అధికారులు చెబుతున్నారు. ఇక్కడ పాదరక్షలు, సంచులు, మనీ పర్సులు, సూట్‌కేసులు, దుస్తులు, ఇతర లెదర్ ఉత్పత్తులు చేస్తారు.కాలుష్యంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మళ్లీ ఇక్కడ తోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తే ఉద్యమం చేస్తామని నేతలు హెచ్చరిస్తున్నారు.

గ్రిగ్స్ విజేతలకు అభినందన సభ

ప్రజాశక్తి-పొదలకూరు

సర్వేపల్లి జోన్ పరిధిలో వెంకటాచలం మండలం కనుపూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ టోర్నమెంట్ పోటీల్లో గ్రిగ్స్ విజేతలకు మంగళవారం టిఎన్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో విద్యార్థులు కబడ్డీ, టెన్నికాయిట్‌లో విజేతలుగా నిలిచారు. పరుగుపందెం, హైజంప్, డిస్క్‌త్రో, జావెలిన్ త్రో, కుస్తీ పోటీల్లో రెండు, మూడు స్థానాలు సాధించారు. విజేతలుగా నిలిచిన కబడ్డీ జట్టు జిల్లా స్థాయిలో పాల్గొంటుందని పాఠశాల



ప్రదానోపాధ్యాయురాలు జాహిద్ జూలియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రిగ్స్ విజేతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సులోచన, ఉపాధ్యాయులు అనిల్, రఘురాం, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - మనుబోలు

గ్రిగ్స్ పోటీల్లో 29 పథకాలు సాధించిన క్రీడకారులతో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. తొలుత పథకాలు సాధించిన విజేతలకు సన్మానం జరిగింది.


అనంతరం పథకాలతో పాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ తాము ఈ పథకాలు సాధించడం వెనుక పీడీలైన హేమలత, వెంకటేశ్వర్లు కృషి ఉందన్నారు.


పాఠశాలకు 29 పథకాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో ఉపసర్పంచ్ దండు చంద్రశేఖర్‌రెడ్డి, పీడీ హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నేటి విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివికె డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పల్ వైవి సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం మంలంలోని కొత్తూరులో ఉన్న జివికె డిగ్రీ కళాశాలలో పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ నిర్వాహణ కన్వీనర్‌గణేశం కృష్ణారెడ్డి గాంధీజి సిద్ధాంతాలపై విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ చేస్తున్న ఉత్తమసేవలు ఆశ్రమ పుణ్యం అన్నారు. అనంతరం విద్యార్థులకు గాంధీజీ బాల్యం గురించి వివరించారు.కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు గూడూరు లక్ష్మి, ప్రచార కమిటీ సభ్యులు శివరామయ్య, రిటైర్డ్ టీచర్ రంగారావు, కళాశాల సిబ్బంది వెంటేశ్వర్లు, జానకి,అశోక్,రజియా, సురేంద్రబాబు, పాల్గొన్నారు.





వెండి తెర

అర్చన : హలో
లీలామహల్ : ఎం.సిఎ,హలో
ఎస్-2 : స్క్రీన్ 1 : ఎం.సి.ఎ, హలో
స్క్రీన్ 2 : హలో



స్కీన్ 3 : టైగర్ జిందహై
ది సినిమా -స్క్రీన్ 1 టైగర్ జిందహై **స్కీన్2** ఎం.సి.ఎ.
స్కీన్ 3 :హలో


స్క్రీన్ 4 : , ఎం.సి.ఎ,
స్క్రీన్ 5 హలో
నర్తకి, **ఆక్సిజన్**
సిరి– స్క్రీన్ 1,ఒక్కక్షణం
: సిరి స్క్రీన్–2హలో
వినాయక: **స్పైడర్** కొత్తహాలు: అడవిరాముడు **గూడూరు : సంగం-** రాజాది గ్రేట్ **సుందర మహల్-**: పైసా వసూల్,
శ్రీనివాసతేజ : వివేకం,
విసినిమాస్: బాహుబలి, ఫాస్ట్అండ్ ఫ్యూరీయస్ 8, **కావలి: లత - రాజుగారి గదిమానస: స్పైడర్, స్రవంతి** – జై లవకుశ,
వెంకటేశ్వర : రాజాది గ్రేట్
ఆత్మకూరు: రామకృష్ణ- జవాన్ బావుడు శ్రీనివాస: జవాన్ రాధ, **బుచ్చిరెడ్డిపాళెం: రాజ్ కిషోర్-**



చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ కోడి రూ.96
లేయర్ : కోడి రూ. 60
బ్రాయిలర్ చికెన్: రూ.156
స్కిన్‌లెస్ చికెన్: రూ.182
లేయర్ మాంసం 102




రైతుబజారులో కూరగాయల ధరలు (నిన్నటివి)

టమోటాలు	రూ.10.00
వంకాయలు	రూ.20.00
పచ్చిమిర్చి	రూ.20.00
ఉర్లగడ్డలు	రూ.20.00
క్యాబేజీ	రూ.20.00
క్యారెట్	రూ.50.00
బెండకాయలు	రూ.30.00
అల్లం	రూ.40.00
ఎర్రగడ్డలు	రూ.40.00
కాకరకాయలు	రూ.25.00
దొండకాయలు	రూ.20.00
చేమగడ్డలు	రూ.30.00
బీరకాయలు	రూ.40.00
దోసకాయలు	రూ.20.00
మామిడి కాయలు	రూ.120.00
అరటికాయలు	రూ.4.00
పందిరి చిక్కుళ్లు	రూ.35.00
గోరుచిక్కుళ్లు	రూ.25.00
బీట్రూట్	రూ.20.00
క్యాలీఫ్లవర్	రూ.20.00

బంగారం ధరలు



గ్రాము ధర: రూ.2,737
సవర ధర: రూ. 21,896
వెండి గ్రాము ధర:39.72
వెండి కిలో రూ.39,720



నిమ్మ మార్కెట్ ధరలు

గూడూరు: పెద్దవి రూ.2200, చిన్నవి రూ.1000
పొదలకూరు: పెద్దవి: రూ. 1800, సన్నవి రూ.900,

ఫ్లెమింగో పక్షుల పండుగపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఫ్లెమింగో పక్షుల పండుగకు సినీతార హన్సిక, టివి తారలు వస్తున్నారని, సంగీత దర్శకుడు గాన కచేరీ ఉంటుందని జెసి ఇంతియాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో ప్రముఖ హోటళ్ల యాజమాన్యాలు, షాపింగ్‌మాల్ ప్రతినిధులు, సినిమా థియేటర్ల ప్రతినిధులు, జ్యూయలరీ షాపు ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ముఖ్యంగా నాలుగు ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య వేదికగా సూళ్లూరు పేటలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులకు అనుగుణంగా ఆహార పదార్థాలు, స్నాక్స్ అందించేందుకు వీలుగా తమ తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత యాజమాన్యాన్ని కోరారు. ఉచితంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా బుధవారం స్థానిక విఆర్‌సి ప్రాంగణం నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెసి ఇంతియాజ్

భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

వైఎస్ఆర్ నగర్లో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు కందనూరు సురేష్ (42) మంగళవారం మృతి చెందారు. మృతదేహాన్ని ఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రావల్సిన చంద్రన్న బీమా, కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా రావాల్సిన సంక్షేమ నిధి, రాయితీలను కార్మికుని కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం కార్యదర్శి కొండా ప్రసాద్, డివిజన్ సిపిఎం డివిజన్ కార్యదర్శి శీనయ్య, వైయస్ఆర్ నగర్ బాధ్యులు కండే కోటేశ్వరరావు, ఎస్‌కె జలీల్, మహిళా సంఘం కార్యదర్శి వెంకటలక్ష్మి, అనసూయమ్మ, నర్శింహులు, దయాకర్, రమణయ్య, నగేష్ పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



క్రైస్తవులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని ఆపాలని క్రిస్టియన్స్ కేర్ రీస్టోర్ చైర్మన్ మైనంపాటి ఏసురత్నం తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మతమార్పిడులు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వారికి ఇష్టమైన మతాల్లోకి వెళ్లే హక్కు ఉందన్నారు. క్రైస్తవుల వాస్తవ జనాభాను వెంటనే నమోదు చేయాలన్నారు. రీస్టోర్ క్రైస్తవుల ఐక్యత, భద్రత, హక్కుల కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో డేవిడ్ దయాసాగర్, సురేంద్రబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎపి నాయీబ్రాహ్మణ సేవాసంఘం జిల్లా కన్వీనర్ కిన్నెర శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 19న విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో తనను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నారన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న నాయకులకు ధన్యవాదాలు తెలి పారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'జన్మభూమి మా ఊరు' సభలు బహిష్కరణ

ప్రజాశక్తి - కావలి

కావలి పట్టణం 1వ వార్డులో మంగళవారం జరగాల్సిన జన్మభూమి – మాఊరు కార్యక్రమం అధికారపార్టీ నేతల అసమ్మతి కారణంతో విఫలమైంది. స్థానికంగా తమకు అనుకూలంగా మున్సిపల్ అధికారులు పనిచేయలేదన్న వెలితితో స్థానిక కౌన్సిలర్ పులి రజని, ఆమె భర్త మాజీ ఎఎంసి డైరక్టర్ పులి చక్రపాణిలు సభనుండి అలిగి వెళ్లిపోయారు. పింఛన్లు తీసుకోవాల్సిన వృద్ధులు మినహా మిగిలిన వారందరూ వెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. ఇక్కడ దోరడ్ల ఆదినారాయణ అనే వ్యక్తి గ్రామనత్తం స్థలాన్ని ఆక్రమించాడని పులి చక్రపాణి దంపతులు స్థానిక ప్రజలతో కలిసి గతంలో ఆందోళన చేశారు. ఆదినారాయణ అంతకు ముందే తాను ఆక్రమించిన గ్రామనత్తం స్థలాన్ని మున్సిపాలిటీలో క్రమబద్ధీకరించుకున్నాడు. ఆయన ఆ స్థలంలో ఇల్లు కట్టేందుకు మున్సిపల్ అధికారులు అనుమతి ఇచ్చారు. ఇది తెలియని పులి దంపతులు ఆందోళన చేశారు. ఈ లోగా మున్సిపల్ ఆమోదం పత్రాన్ని తీసుకెళ్లి ఆదినారాయణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదినారాయణ ఇల్లు నిర్మించుకునే క్రమంలో పులిరజని దంపతులు జోక్యం చేసుకోకూడదని వారికి నోటీసులు పంపింది. అధికారపార్టీ నాయకులు, తమకు అనుకూలంగా మున్సిపల్ అధికారులచేత ఆదినారాయణ స్థలాన్ని ఖాళీచేయించలేకపోగా,. కోర్టు తమకు వారి నిర్మాణాలలో జోక్యం చేసుకోకూడదని ఇచ్చిన నోటీసుల కారణంగా ఈ జన్మభూమిని వారు జరగనివ్వకుండా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నోటీసులు వీరివద్ద ఉండగా, వారి మనుషులే వచ్చి జన్మభూమిని జరుగనివ్వమని, ఆపమని గొడవచేశారు. విషయమేమిటని జన్మభూమి టీమ్ లీడర్ మున్సిపల్ ఆర్ఐ కె.శేఖర్ విచారించారు. ఇంతలో సభలో కూర్చొని ఉన్న పులి చక్రపాణి, ఆయన సతీమణి, 1వ వార్డు కౌన్సిలర్ పులిరజనిలు పైకిలేచి తమకు కోర్టు నోటీసులు ఇచ్చిందని నోటీసులు చూపించారు. పులిరజని దంపతులు పథకం ప్రకారం జన్మభూమి కార్యక్రమాన్ని భగ్నం చేశారని మద్దూరుపాడులో ఉన్న ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.


వెలవెలబోయిన జన్మభూమి సభ


సర్దుబాటుచేస్తున్న రూరల్ పోలీసులు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - కావలి

నెల్లూరుజిల్లా కేంద్రసహకార బ్యాంకు డైరక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మంగళవారం బోగోలు మండలం ముంగమూరు ఎయిడ్స్ బాధితుల ఆదరణ కేంద్రంలో బాధితులకు స్వీట్లు, హాట్లు, పండ్లు, పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకినవారు దిగులుపడకూడదన్నారు. మనోధైర్యంతో ఆనందంగా జీవించాలన్నారు. వారికి నూతన సంవత్సరల శుభాకాంక్షలు తెలియచేశారు. ఎస్‌విపాలెం సర్పంచ్ భవాని, కేంద్రం నిర్వాహకులు సింహాద్రి, మారిశెట్టి శ్రీకాంత్, పొట్టేలు వెంకటేశ్వరరావు, వెంకటేశ్, ప్రభాకర్, అభి, పాల్గొన్నారు.


పౌష్టికాహారన్ని పంపిణీ చేస్తున్న సుధీర్‌నాయుడు


పండ్లు పంపిణీ చేస్తున్న జెసి ఇంతియాజ్

కులమతాలకతీతంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

మానవతా దృక్పథంతో ప్రజలకు సేవలు చేయాలని జెసి ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. స్థానిక సర్వజన ఆస్పత్రిలో మంగళవారం ఆలిండియా మానవత్వ సందేశ సమితి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆ సమితి సభ్యులు ఎస్‌కె మస్తాన్‌బాషా మాట్లాడుతూ మానవతా సందేశంతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సంస్థను ప్రారంభించామన్నారు. రోగులకు పాలు, పండ్లు పంచడం, రక్తదానాలు శిబిరాలు నిర్వహించడం, ఉచిత మెడికల్ క్యాంపులు లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణ, ఆర్ఎంఒ వరప్రసాద్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న సభ్యులు

అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

స్థానిక సర్వజన ఆస్పత్రిలో సేవాభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు శంకర్ తెలిపారు. ఈ సంస్థ ద్వారా విద్య, ఉపాధి రంగాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు తెలిపారు.

ఆదిభట్ల నారాయణ దాస్ వర్ధంతి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బుజబుజ నెల్లూరులోని శ్రీనివాస ఇంగ్లీషు మీడియం పాఠశాల్లో ఆదిభట్ల నారాయణ దాసు వర్ధంతి సభ జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. చైల్డ్ ఫర్ ఇండియా జిల్లా అధికారి గీత మాట్లాడుతూ తెలుగు, సంస్కృతం, తమిళం, హిందీ, బెంగాలీ, ఆంగ, అరబ్బి, పార్శిక భాషల్లో ప్రావీణ్యత సాధించిన ఆధిభట్ల తన భాషా ప్రతిభతో గ్రంథాలను రచించారన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన సాయికుమార్ రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు టి.వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహనరాజు, కరస్పాండెంట్ సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 3
జనవరి 2018


టెన్నిస్ ఆటలో నిమగ్నమైన క్రీడాకారిణులు

ఉత్సాహభరితంగా టెన్నిస్ పోటీలు




ఎగిరి కట్ కొడుతున్న క్రీడాకారిణి

ప్రజాశక్తి - కావలి

స్థానిక విట్స్ టెక్నికల్ అకాడమి (విటిఎ) ఆధ్వర్యంలో జరుగుతున్న డిఆర్ మెమోరియల్ నేషనల్ సిరీస్ అండర్ 16 టెన్నిస్ టోర్నమెంట్ 2వ రోజున వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు, క్రీడాకారిణిలు సింగిల్స్, డబుల్స్ మ్యాచ్‌లు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలికల సింగిల్స్‌లో తెలంగాణకు చెందిన పావని, ఎ.పికి చెందిన ముబాషిరపై ఆడి 2-0, 7-6, 9-7, 6-3 స్కోరు తేడాతో గెలుపొందారు. తమిళనాడుకు చెందిన బండారు కుందనశ్రీ, స్వేత సమంతపై 6-1, 6-1, 2-0 స్కోరుతో గెలిచారు. తెలంగాణకు చెందిన సంజన సిరిమల్ల, మలిష్కపై ఆడి 2-0, 6-3, 6-1 స్కోరుతో గెలుపొందారు. తమిళనాడుకు చెందిన సాయిదియబాలాజీ, అదితి నారాయణపై 2-1, 6-4, 4-6, 6-3 స్కోరుతో విజయం సాధించారు. ఎ.పికి చెందిన లక్ష్మిసహిత రెడ్డి, రేష్మామరూరిపై 6-3, 6-2, 2-0 స్కోరుతో గెలుపొందారు. తెలంగాణకు చెందిన అదితి ఆర్నె, జాహ్నవి మటంపై 6-0, 6-1, 2-0 స్కోరుతో గెలుపొందారు. తమిళనాడుకు చెందిన అదితి వెంకటకృష్ణన్, దీపలక్ష్మిపై 6-0, 7-6, 7-1, 2-0 స్కోరుతో గెలుపొందారు. ఎపికి చెందిన జ్ఞానిత అసుపు, కుషిసంతోష్‌పై 6-3, 6-2, 2-0 స్కోరుతో గెలిచారు. తెలంగాణకు చెందిన సృజన రయరాల, తెలంగాణకు చెందిన అమూల్యా సకృతపై 2-0, 6-0, 6-0 స్కోరుతో గెలుపొందారు. తెలంగాణకు చెందిన తనుషిత రెడ్డి, లాలిత్య భాస్కర్‌రెడ్డిపై 2-1, 6-2, 2-6, 6-0 స్కోరుతో గెలిచారు. తెలంగాణకు చెందిన రిద్ధి కాకర్లమూడి, ఎ.పికి చెందిన పవిత్రరెడ్డిపై 2-0, 6-3, 6-0 స్కోరుతో విజయంసాధించారు. తెలంగాణకు చెందిన సంస్కృతి, తెలంగాణకు చెందిన అపూర్వ వేమూరితో ఆడి 2-0, 6-1, 6-2 స్కోరుతో గెలుపుసాధించారు. తమిళనాడుకు చెందిన కిరణ్‌రాణి, తెలంగాణకు చెందిన వేద వర్షితపై 2-0, 6-3, 6-2 స్కోరుతో గెలిచారు. మహారాష్ట్రకు చెందిన సాయిరాజేష్, తెలంగాణకు చెందిన నిర్మయ్‌పై 2-0, 6-4, 6-2 స్కోరుతో తేడాతో ఎలపై నిలిచారు. తెలంగాణకు చెందిన స్మృతిభాషిణి, తెలంగాణకు చెందిన కుంకుమనీలపై 2-0, 6-4, 6-3 స్కోరు తేడాతో విజయం సాధించారు. బాలుర సింగిల్స్‌లో తమిళనాడుకు చెందిన భూపతి, ఎ.పికి చెందిన హితేష్‌పై 2-0, 6-2, 6-0 స్కోరు తేడాతో గెలుపొందారు. తమిళనాడుకు చెందిన అర్జున్ రత్నం, తారకేష్ అషోకర్‌పై 2-0, 6-4, 6-0 స్కోరు తేడాతో విజయం సాధించారు. తెలంగాణకు చెందిన శశిధర్ కుటి, కౌషిక్‌కుమార్‌రెడ్డిపై 6-1, 6-1 స్కోరు తేడాతో మ్యాచ్ గెలిచారు. తమిళనాడుకు చెందిన పి.హితేష్, కర్ణాటకు చెందిన విశాల్ శరవణన్‌పై 6-2, 6-3 స్కోరుతో గెలిచారు. హర్యానాకు చెందిన ఆమన్ తాహియా, యశ్వవర్ధన్ సింగ్ 6-3, 6-2 స్కోరుతో గెలిచారు. కర్ణాటకు చెందిన రూపేష్ కుమార్, నిథిలాన్ ఏరిక్‌పై 6-2, 4-6, 7-5 స్కోరుతో విజయం సాధించారు. తమిళనాడుకు చెందిన ఆదిత్య కుమార్‌సేన్, మహారాష్ట్రకు చెందిన క్రిష్టఫాపై 6-0, 6-2 స్కోరుతో గెలిచారు. గుజరాత్‌కు చెందిన హీరాత్ నాచోడా, ఎ.పికి చెందిన ప్రీత్ మహల్లాఖాన్‌పై 6-1, 6-1 స్కోరు తేడాతో గెలిచారు. మహారాష్ట్రకు చెందిన సన్మయ్ రాహుల్ గాంధీ, ముహిత్ సాయికరణ్‌రెడ్డిపై 6-2, 7-5 స్కోరుతో విజయం సాధించారు. కర్ణాటకు చెందిన అర్జున్ ప్రేమ్‌కుమార్, కర్ణాటకు చెందిన శశాంక్ నాడేపై ఆడి 2-1, 2-6, 7-5, 6-2 స్కోరు తేడాతో గెలుపొందారు. డబుల్స్‌లో తెలంగాణకు చెందిన తనుషిత రెడ్డి బాలాజీ, నిర్మయ్‌లు తమిళనాడుకు చెందిన వైష్ణవి వెంకటేష్, తెలంగాణకు చెందిన క్రిషిరాపొట్లూర్‌లపై ఆడి 6-1, 6-1 స్కోరు తేడాతో గెలుపొందారు. తమిళనాడుకు చెందిన సాయిదియా బాలాజీ, కర్ణాటకు చెందిన యశస్విని గౌధలు, తెలంగాణకు చెందిన రిధ్వి కాకర్లమూడి, ఎ.పికి చెందిన పమతారెడ్డిలపై 4-6, 6-4, 11-9 స్కోరు తేడాతో ఆడి విజయధంగా మ్రోగించారు. ఈ కార్యక్రమం విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, విట్స్ నిర్వాహకులు దొడ్ల విధ్యాధర్‌కుమార్‌రెడ్డి, డైరక్టర్ దొడ్ల లిఖిత్‌రెడ్డి, అనుమాలశెట్టి రామకృష్ణల ఆధ్వర్యంలో జరుగగా, కళాశాల పిడిలు డాక్టర్ ప్రసాదరెడ్డి, డాక్టర్‌ఆర్.మాల్యాద్రి, కె.కోటేశ్వరమ్మ, చీఫ్ రెఫ్రీ సోమనాథ్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు.


కట్ కొడుతున్న క్రీడాకారిణి



‘పచ్చిపాల’పై వేటు ?

మంత్రిని కలవడంపై అధిష్టానం సీరియస్

క్రమశిక్షణ చర్యలకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - మనుబోలు

వైసిపి మండల కన్వీనర్ పచ్చిపాల జయరామిరెడ్డిపై వేటుపడే అవకాశాలున్నట్లుగా తెలుస్తోంది. మండల కన్వీనర్‌గా తొలగిస్తారా లేక పార్టీ నుంచే సస్పెండ్ చేస్తారా అన్నిది తేలాల్సి ఉందని సమాచారం. జయరామిరెడ్డి పార్టీలో ఉంటూ మరో వైపు మంత్రిని కలవడం ఆయనతో సన్నిహితంగా ఉండడం తెలిసిందే. పార్టీ మండల కన్వీనర్‌గా ఉండి మంత్రి సోమిరెడ్డిని కలసి పూల మాల వేసి ఆయనతో కలసి ఉండడంపై పార్టీ అధిష్టానం సీరియస్‌గా ఉంది. ఆయనపై క్రమశిక్షణ చర్యలకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధిష్టానానికి రాతపూర్వకంగా ఫిర్యాదులు అందినట్లుగా సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఏ విషయం తేల నుంది. గతంలో కొంత కాలంగా జయరామిరెడ్డి పార్టీకి దూరంగా ఉన్నారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనూ వైసిపి పక్క గెలిచిన జెడ్‌పిటిసి టిడిపి గూటికి పంపడంలో ఆయన హస్తం ఉన్నట్లుగా అప్పట్లో భావించారు. కొంత కాలంగా పార్టీలో లేరు. కన్వీనర్ పదవులు ఇతర మండలాలకు ప్రకటించి మనుబోలుకు ప్రకటించకపోవడం అప్పట్లో చర్చనీ యాంశమైంది. స్థానిక నాయకులతో చర్చించి మళ్లీ పార్టీలోకి తీసుకున్నారు. మరలా ఆయనలో మార్పు రాకపోవడంతో క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల కాలంలో పచ్చిపాల జయరామిరెడ్డితో పాటు దండు చంద్రశేఖర్‌రెడ్డిలు పార్టీ నుంచి వెళ్లిపోతారని అంతా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని కలవడంతో అధిష్టానం ఆలోచనలో పడింది. పార్టీలో ఉండి ఇలా చేయడం బావ్యం కాదని భావిస్తున్నారు. జయరామిరెడ్డి మాత్రం తనకు పార్టీతో సంబంధం లేదని అన్ని పార్టీల వారితో తాను సన్నిహితంగా ఉంటానని చెబుతున్నారు. ఆయన వాదనను ఎవరూ పట్టించుకోవడం లేదు. అందుకే అధిష్టానం చర్య తీసుకునేందుకు సిద్ధమైంది. ఒకరిపై చర్యలు తీసుకుంటే మిగిలిన వారు భయంగా ఉంటారని అదిష్టానం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లుగా సమాచారం. ఏదేమైనా పార్టీ నుంచి ఎంత మందిని సస్పెండ్ చేస్తారో బయటపడనుంది.


జయరామిరెడ్డి





వైద్య రంగానికి రాజకీయ రంగు



నష్టపోతామంటున్న వైద్య విద్యార్థులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఉన్నతంగా కనిపించేది వైద్యవృత్తి. ఎంతో వ్యయప్రయాసాలకోర్చి విద్యార్థి వైద్యుడవుతారు. ప్రైవేటు మెడికల్ కళాశాలలు లేని రోజులో లక్షల్లో విద్యార్థులు వందల్లో ఉన్న మెడికల్ సీట్ల కోసం పోటీపడేవారు. ఎంతటి ధనవంతులైనా కృషితోమాత్రమే మెడికల్ సీట్లు సంపాదించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితిలో కొంత మార్పు కనిపిస్తుంది. ప్రైవేటు భాగస్వామ్యం పెరిగిపోయింది. వైద్యరంగంలోనూ ప్రైవేటు మెడికల్ కళాశాలలు వచ్చాయి. నిధులు హెచ్చించి వైద్యవిద్యను అభ్యసించేవారు ఉన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాల ంటే నిపుణులైన వైద్యులు కావాలి.

నిధులు హెచ్చించి మెడికల్ సీటు సంపాదించిన వైద్య విద్యార్థి తాను పెట్టిన పెట్టుబడిని రాబట్టాలని అనుకుంటారు. ఎక్కువ మంది ఇలాగా ఆలోచిస్తే ఉచితంగా పేదలకు వైద్య సేవ చేసేవారే కరువైపోతారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 60 :40 శాతంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సీట్ల కేటాయింపు ప్రస్తుతం 40 : 60 మార్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే జిఒ 465ను తీసుకొచ్చి ఆర్‌ఎంపి, పిఎంపిలకు డాక్టర్లతో సమానంగా వైద్యాన్ని అందించడానికి అనుమతిస్తున్నారు. మానవ శరీరాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడానికి ఐదేళ్లపాటు వైద్యశాస్త్రాన్ని అధ్యయనం చేస్తే వైద్యుడు అయ్యేవారు. ఇంతటి మహోన్నతమైన వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసి వ్యాపారం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం ఆందోళన కలిగించే అంశం. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఎంసిఐని రద్దు చేసి మెడికల్ కళాశాలపై తనిఖీలను నిరోధించేందుకు ప్రయత్నిస్తుంది. రాజకీయ స్వార్థం కోసం వైద్యంపై తగిన సామర్థ్యం, అభ్యసన లేనివారిని వైద్యులుగా చూపుతూ వాస్తవంగా వైద్యశాస్త్రాన్ని అభ్యసించిన వైద్యుల ప్రాతినిధ్యాన్ని తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని వైద్యరంగంలోని ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక సర్వజన ఆస్పత్రిలో మంగళవారం వైద్యరంగంలో రాజకీయ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ మెడికల్ కళాశాల విద్యార్థులు, వైద్యులు ధర్నా నిర్వహించారు. ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నుంచి విద్యుత్ కార్యాలయం సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



వైద్య విద్యార్థులకు నష్టం


ప్రైవేటీకరణతో విద్యార్థులు అతిక శాతం నష్టపోతారు. బిటెక్ విద్యార్థులతో సమానంగా నిరుద్యోగుల సంఖ్య వైద్యరంగం లోనూ పెరిగి పోతుంది. కేవలం ఒక బ్రిడ్జి కోర్సును ప్రవేశపెట్టి అందరిని వైద్యులుగా పరిగణించడం సరికాదు.



పురుషోత్తం, ఎంబిబిఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థి

ఎంసిఐ రద్దు దారుణం


ఎంసిఐని రద్దు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టే కార్యక్రమం అత్యంత దారుణం. పేద విద్యా ర్థులకు వైద్య వృత్తిని దూరం చేయడానికి 40 శాతం సీట్లను మాత్రమే రెగ్యులర్ చేస్తున్నారు. ఆయుష్, యునాని, హోమియో వైద్యులు కూడా 465 జిఒ ప్రకారం అలోపతి వైద్యులుగా చలామణిలోకి తీసుకురావడం అన్యాయం



డాక్టర్ కె ఉదయ్‌కుమార్,

నాణ్యత లోపిస్తుంది...

అవగాహన లోపంతో చేసే వైద్యం వల్ల రోగులకు నష్టం కలగనుంది. ఎంసిఐ తనిఖీలు ఏడాదికి 3,4 సార్లు జరు గుతాయి. ప్రస్తుతం దీన్ని రద్దు చేస్తే ప్రతి 10 ఏళ్లకు ఒక్కసారి మాత్రమే తనిఖీలు జరు గుతాయి. వైద్యంలో నాణ్యత కొరవడతుంది.



డాక్టర్ లక్ష్మీశ్రీనివాస్, కార్డియాలజిస్టు


అన్ని విధాలుగా నష్టం

ఎంతో కష్టపడి ఐదేళ్ల వైద్య వృత్తిని పూర్తి చేసిన తర్వాత కూడా ఎగ్జిట్ పరీక్ష పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేయడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ విధానాల వల్ల అన్ని విధాలుగా పోటీ పెరిగి వాస్తవంగా వైద్య శాస్త్రాన్ని అభ్యసించేవారు నష్టపోతారు.



నాగేంద్రవర్మ, ఎంబిబిఎస్ తృతీయ సంవత్సరం

జోరుగా తంబోలా జూదం..!



తంబోలా ఆట ఆడే బోర్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

- ◆ ఆకర్షితులవుతున్న యువకులు
- ◆ ఆందోళనలో తల్లిదండ్రులు

ఇటీవల పలు ప్రాంతాలలో జోరుగా తుంబోలా ఆట సాగుతోంది. ఒకప్పుడు ఇంటిల్లిపాది కూర్చొని సరదాగా ఆడుకునే ఈ తుంబోలా ఆట ప్రస్తుతం జూదంగా మారింది. దీంతో ఈ ఆటపట్ల యువకులు ఆకర్షితులై తమ జీవితాలను పాడుచేసుకుంటుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు పంచాయతీలలో ఈ తుంబోలా ఆట విచ్చలవిడిగా జరుగుతోంది. పండుగలు, ఆదివారాలలో ఆడే ఈ ఆట ప్రస్తుతం నిరంతర ఆటగా మారింది. తంబోలా ఆట ఇస్కపాళెం పంచాయతీలో క్రమం తప్పకుండా ప్రతిరోజు జరుగుతున్నట్టు సమాచారం. 10 మంది నుంచి 20 మంది వరకూ యువకులు ఈ ఆటలో పాల్గొంటున్నట్లు సమాచారం. తంబోలా గేమ్ కోసం నెంబర్లతో సిద్ధం చేసిన అట్టతోపాటు, నెంబర్లతో కూడిన టోకెన్లు ఉన్నాయి. ఆటలో పాల్గొనే వారికి నిర్వాహకులు వివిధ నెంబర్లు కలిగిన స్లిప్పులు ఇస్తారు. అనంతరం నిర్వాహకులు నెంబర్లు కలిగిన టోకెన్లను ఓ డబ్బాలో వేసి కులికించి కింద వేస్తారు. ఆటలో పాల్గొన్న వారి వద్ద ఉన్న స్లిప్పుల్లోని నెంబర్లలో ఎవరికైతే పది నెంబర్లు తగులుతాయో ఆటలో పాల్గొన్న వారందరు పెట్టిన పైకం మొత్తాన్ని వారికి ఇచ్చేయాల్సి ఉంది. ఆటలో రూ. 10 నుంచి రూ. 100 వరకు బెట్టింగ్ కాస్తుంటారు. పేకాట ఒకింత రిస్కుతో కూడుకోవడంతో జూదరులు తంబోలా ఆటపై ఆసక్తిని చూపుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో యవత, విద్యార్థులు ఈ తంబోలా జూదంపై ఆకర్షితు లౌతున్నట్టు వినికిడి. తుంబోలా ఆటల వద్ద మందు చబాబులు చేరుతుండడంతో అప్పుడప్పుడు వాగ్వివాదాలు చోటు, చేసుకుంటు న్నట్టు తెలుస్తోంది. ఒక్కోసారి ఈ వాగ్వివాదాలు ఘర్షణకు దారి తీస్తుండడంతో ఎప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంభవిస్తాయో, నని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దాంతో పోలీసులు తుంబోలా ఆటలపై ప్రత్యేక నిఘా పెట్టి వాటిని నివారించాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు.


తంబోలా ఆడే బోర్డు

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి



షీల్డు సాధించిన విద్యార్థులు

విద్యార్థులకు అభినందన

చిట్టమూరు: గూడూరు మండలం తిక్కవరంలో ఇటీవల నియోజకవర్గస్థాయి 96వ గ్రిగ్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిట్టమూరు మండలం అరవపాళెం ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి పతకాలు సాధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. వంద మీటర్ల పరుగు పందెంలో ఎం. సుమాలక్ష్మి, నాలుగు మీటర్ల పరుగుపందెంలో డి.భువన, షార్ట్‌ఫుట్‌లో ఎం.చందన ద్వితీయస్థానంలో నిలిచారు. డిస్కత్రోలో ఎం.పవన్‌కుమార్ మూడోస్థానం సాధించాడు. సీనియర్ బాలికల విభాగంలో కబడ్డీలో పాఠశాల విద్యార్థులు విన్నర్లుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు.ఉపాధ్యాయులు వారిని అభినందించారు.




సైకిల్ యాత్రికుడికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

సైకిల్ యాత్రికుడికి స్వాగతం

ప్రజాశక్తి - గూడూరు

హైదరాబాద్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్‌తో యాత్ర చేస్తున్న వ్యక్తికి గూడూరు ఎబివిపి నాయకులు స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి కన్యాకుమారి వరకు ప్రవీణ్ అనే యువకుడు సైకిల్ యాత్ర చేస్తున్నాడు. స్థానిక స్వర్ణాంధ్రభారతి కళాశాల వద్ద ఎబివిపి నాయకులు ఆ యువకుడిని ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సైక్లిస్ట్ ప్రణీత్ మాట్లాడుతూ తాను సైక్లింగ్ చేయడానికి యువత వివేకాందుని ఆశయాలతో ముందుకు వెళ్ళాలనే ఆలోచనతో ఈ యాత్రను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎబివిపి డివిజన్ కార్యదర్శి మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి యువజన కార్యదర్శిగా మహేష్‌రెడ్డి



ప్రజాశక్తి - గూడూరు

వైసిపి యువజన విభాగం గూడూరు డివిజన్ కార్యదర్శిగా గూడూరుకు చెందిన దండు మహేష్‌రెడ్డిని నియమించింది. ఆ మేరకు ఆయనకు నియామక పత్రాలను అందజేశారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎంఎల్ఎ కిలివేటి సంజీవ య్యకు, ఎంపి రాజమోహన్‌రెడ్డి, ఎన్ ప్రసన్నకుమార్‌రెడ్డి , గూడూరు ఇన్‌ఛార్జి మురళిధర్, సిఇసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గూడూరు: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ అన్నారు.స్థానిక ఒకటో వార్డులోని శాంతినగర్‌లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ విజయమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గానికి ఐదువేల పింఛన్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అనారోగ్యానికి గురైన వారికి సిఎం సహాయనిధి నుంచి ఆదుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబును తిరిగి సిఎం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిడిపిఒ ఉమామహేశ్వరి, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగుదేశం పట్టణాధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, బాలిబోయిన రమేష్, గుండాల భారతి, షంషీర్, నూర్‌జహాన్, గోవిందు మస్తానమ్మ, నాయకులు కోడిపర్తి శ్రీదర్, కె. గురవయ్య, గోను శివకుమార్, ఎంబేటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం రేషన్‌కార్డులు అందజేశారు. స్థానిక జనార్దన్‌రెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో 2, 3, 4 వార్డులకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు, చోళవరం గిరి, నూర్‌జహాన్, రమీజా, పాల్గొన్నారు

చిట్టమూరులో..

ప్రజాసమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి ఎల్లసిరి మంజులమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్‌నాయుడు తెలిపారు. మండలంలోని మల్లాం, ఎల్లూరు, బిజికె పాళెంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. బిజికెపాళెంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్థానిక , వ్యక్తిగత సమస్యలతో పాటు పంచాయతీల్లో మౌలికవ సతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొంతమందికి కొత్త రేషన్‌కార్డులు అందజేశారు. పింఛన్లు పంపిణీ చేశారు. సిఎం చంద్రబాబు జన్మభూమి సందేశం వినిపించారు. గ్రామసభలు స్థానిక సర్పంచుల అధ్యక్షతన జరిగాయి. దరఖాస్తు చేసుకున్న వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో సర్పంచులు కామిరెడ్డి సునీల్‌రెడ్డి, శ్రీపతి రత్నమ్మ, పెళ్లూరు సౌజన్యారెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ సురేష్‌బాబు, ఇఒపిఆర్‌డి వీరబ్రహ్మం, విఆర్‌ఒలు రమేష్, సుధా, ఎంపిటిసిలు బుజ్జమ్మ, సుభాషిణీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నారావు, ఉపాధ్యక్షుడు సుబ్బరామయ్య, జిల్లా కార్యదర్శి మస్తాన్‌రెడ్డి, ఎన్‌టిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు లోకనాథం, సాగునీటి సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గూడూరు: మాట్లాడుతున్న ఎంఎల్ఎ



సైదాపురం: జనం లేక వెలవెలబోతున్న గ్రామసభ



దొరవారిసత్రం : మాట్లాడుతున్న ఎంఎల్‌సి వాకాటి

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం మండలం నేలపట్టు, వేణుంబాక, చందనముడి, మీజూరులో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం వేణుంబాకలో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం పేదల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. అర్హులైనవారికి పక్కా ఇళ్లు, పింఛన్లు, అందజేస్తున్నట్లు తెలిపారు. ఏలికాడు-మీజూరు మధ్య చెక్‌డ్యాంల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెరువులకు తెలుగుగంగ నీరు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శీనానాయక్, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ వసంతమ్మ, ఎంపిడిఒ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంఇఒ మస్తానయ్య, నాయకులు మును స్వామి నాయుడు, సుబాన్, షబ్బీర్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



చిట్టమూరు : మాట్లాడుతున్న ఎంపిపి

కోటలో..

కోట మండలం కేశవరం, ఊనుగుంటపాళెంలో మంగళ వారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కేశ వరంలో తహశీల్దార్ కోసూరు రాజ్యలక్ష్మి ఆధ్వర్యాన, ఊను గుంటపాళెంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య ఆధ్వర్యాన జన్మ భూమి గ్రామసభలు జరిగాయి. సభల్లో చంద్రన్న సంక్రాం తి కానుక అందజేశారు. అదేవిధంగా కొంత మందికి రేషన్‌కార్డులు అందజేశారు. కేశవరంలో వివిధ సమస్యలపై 32 అర్జీలు వచ్చాయి. ఇళ్లకోసం ఎనిమిది మంది, పింఛన్ల కోసం ఎనిమిది మంది, రేషన్‌కార్డుల కోసం ఐదుగురు, రుణమాఫీ కోసం 9మంది అర్జీలు పెట్టుకున్నారు. ఊనుగుంటపాళెంలో గర్భిణులకు సీమంతం చేశారు. వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఇళ్ల కోసం 52మంది దరఖాస్తులు అందిం చారు. కార్యక్రమంలో సర్పంచులు పన్నమాల శైలజ, కృష్ణస్వాతి, తెలుగుదేశం నాయకులు గురుస్వామి, పన్నమాల కోటారెడ్డి, ఆర్‌ఐలు వేణుగోపాల్, రమ్యస్వాతి, ఎఎస్‌ఒ సురేష్, విఆర్‌ఒ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి రేణుకమ్మ, సర్వేయర్ హరిహర, ప్రత్యేకాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం మండలం లింగ సముద్రం, లింగనపాళెం, తుమ్మల తలుపూరు, కలిచేడులో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తొలిరోజు ప్రజలు హాజరు కాకపోవడంతో సభలు వెలవెలబోయాయి. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు దిక్కులేదని, మళ్లీ ఇప్పుడు ఈ కార్యక్రమం ఏమిటని ప్రజలు ప్రశ్నించడం కన్పించింది.

గూడూరు మండలంలో..

గూడూరురూరల్: గూడూరు మండలం మిట్టాత్మకూరులో ఇన్‌ఛార్జి ఎంపిడిఓ కరిముల్లా ఆధ్వర్యాన జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. మంగళపూరులో ఇఓపిఆర్‌డి శశిఇంద్రాణి ఆధ్వర్యాన, నెర్నూరులో డిప్యూటి తహసీల్దార్ శైలా కుమారి ఆధ్వర్యాన జన్మభూమి సభలు జరిగాయి. ఆత్మగౌరవం కింద మరుగుదొడ్లు కట్టుకున్న వారికి నేటికీ బిల్లులు రావడం లేదని మిట్టాత్మకూరులో ప్రజలు ఎంపిడిఓ కరిముల్లా దృష్టికి తీసుకొచ్చారు. నెర్నూరులో 6 రేషన్ కార్డులు మాత్రమే మంజూరు చేయడంతో కొత్తవి కావాలని పలువురు అర్జీలను సమర్పించారు. నెర్నూరులో జరిగిన గ్రామ సభలో 14 పెన్షన్లు మంజూరు చేసినట్లు శైలా కుమారి తెలిపారు. మంగళపూరులో జరిగిన గ్రామ సభలో ముఖ్యంగా ఇంకుడుగుంతలు, తాగునీరు తదితర సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పద్మజ, వైస్ ఎంపిపి మట్టం మురళి , సర్పంచ్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటరూరల్: నాయుడుపేట మండలం తిమ్మాజీకండ్రిగ, చిలమత్తూరులో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తిమ్మాజీకండ్రిగలో ఎంపిపి తుపాకుల కన్నెమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపి నెలవలసుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి సిఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో తహసీల్దార్ మైత్రేయ, టిడిపి మండలాధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, నాయకుడు రఘునాథరెడ్డి, ఎంపిటిసి భూలక్ష్మీ, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు. చిలమత్తూరులో ఎంపిడిఓ శివయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.అర్జీల రూపంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ మునిస్వామినాయుడు, ఎంపిటిసి బల్లి యేసుదాసు, తదితరులు పాల్గొన్నారు.



కోట: సంక్రాంతి కానుక అందజేస్తున్న తహశీల్దార్

పేదలకు బియ్యం అందజేత

నాయుడుపేట రూరల్: నాయుడుపేట మండలం జువ్వలపాళెం పంచాయితీలో నాలుగు ఎస్సీ కాలనీల్లోని ప్రజలకు ఎంపిటిసి పనబాక భూ లక్ష్మీ మంగళవారం తన సొంత నిధులతో చంద్రన్న కానుకతో పాటు బియ్యాన్ని అందించారు. రాబోయే సంక్రాంతిని ప్రతి పేదవారు ఆనందంగా జరుపుకోవాలని ఆమె కోరారు. గతంలో ఆమె తన సొంత నిధులతో ఎస్సీ కాలనీ వాసులకు తాగునీరు బడిపిల్లలకు కావాల్సిన వస్తువుల సమకూర్చినారు. భూలక్ష్మిని పలువురు అభినందించారు.

డెంగ్యూతో యువకుడు మృతి

చిట్టమూరు: మండలంలో విషజ్వరాలు విజృంభించాయి. ఇటీవల మండలంలో విషజ్వరాల బారిన పడి ఇద్దరు మరణించారు. తాజాగా మంగళవారం మరో యువకుడు డెంగ్యూతో మరణించాడు. చిట్టమూరు దళితవాడకు చెందిన పామల ప్రసన్నకుమార్(24) సోమవారం జ్వరం బారిన పడ్డాడు. దాంతో యువకుణ్ని నాయుడుపేటకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో నెల్లూరులోని నారాయణ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడు. డెంగ్యూతో మరణించాడని తెలుస్తోంది.

చివరి ఆయకట్టు వరకూ నీరు

ప్రజాశక్తి - కావలిరూరల్

నియోజకవర్గంలో పంటలు ఎండిపోకుండా చివరిఆయకట్టువరకు నీరందిస్తానని రైతులకు నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ సలహా కమిటిసభ్యులు బీద మస్తాన్‌రావు హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని మన్నెం గదిన్నె, తాళ్లపాళెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. తాళ్లపాలెంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కోసూరి లక్ష్మిప్రత్యూష అధ్యక్షత వహించారు. జెసి-2 వెంకట సుబ్బారెడ్డి, నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ సలహా కమిటిసభ్యులు బీద మస్తాన్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీద మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుకు కృషి చేస్తుందన్నారు. కావలి ప్రాంతంలో ఇటీవల కొంతమంది డ్రామా ఆర్టిస్టులు అవతరించారని వారు ప్రజల్లో గుర్తింపు కోసం పడరానిపాట్లు పడుతున్నారని విమర్శించారు. జెసి-2 సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.. అనంతరం గర్భిణులకు ఐసిడిఎస్ ఆధ్వర్యాన శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో నుడా డైరక్టర్ పాలడుగు రంగారావు, ఎంపిపి పద్రి మహేశ్వరి, మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం మాజీ జెడ్‌పిటిసి నాయుడు రామ్‌ప్రసాద్, ఆర్‌డిఒ ఇస్కా భక్తవత్సలరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ కోసూరి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వాయిల శ్రీనుబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగన్నగారి శ్రీనివాసులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ప్రళయ కావేరి భాస్కర్, మండల తెలుగుయువత అధ్యక్షులు గుర్రం సునీల్‌కుమార్, ఎంపి టిసి మక్కి శ్రీహరి, ఎపిడి వెంకట్రావు, సిడిపిఒ, ఎంపిడిఒ జ్యోతి, డాక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఇ ప్రసాద్, విద్యుత్‌శాఖ ఎఇ నర్సింహరావు, సోమయ్యగారి రాంబా బు, జాలరావు, పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న జెసి-2. బీద


వినతి పత్రం అందిస్తున్న వైద్యులు

ఎన్‌ఎంసి బిల్లుకి వ్యతిరేకంగా వైద్యుల సమ్మె

ప్రజాశక్తి - కావలి

ఎన్‌ఎమ్‌సి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతున్నందుకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా జరుగుతున్న నిరసనలకు మద్దతుగా మంగళవారం కావలి పట్టణ ఐఎమ్‌ఎ శాఖ వారు విధులను బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ముందుగా స్థానిక రవి నర్సింగ్‌హోమ్‌లో సమావేశమైన ఐఎమ్‌ఎ కార్యవర్గం, సభ్యులు ఎన్‌ఎమ్‌సి బిల్లులోని లోపాలను, కుట్రనే బహిర్గతం చేస్తూ మీడియాకు తెలిపారు. అనంతరం వైద్యులందరూ కలిసి కావలి ఆర్‌డిఒ కార్యాలయంలోని డివిజనల్ పరిపాలనాధికారి శ్రీనివాస్‌కు మెమోరాండం సమర్పించారు. పై సమావేశానికి కావలి ఐఎమ్‌ఎ ప్రెసిడెంట్ డాక్టర్ పద్మజ, సెక్రటరి, డాక్టర్ నళినీపద్మ, కోశాధికారి డాక్టర్ ఉష, పట్టణంలోని డాక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఎన్‌ఎమ్‌సి బిల్లు వల్ల ప్రైవేటు కళాశాలలు విచ్చలవిడిగా వెలసి, అక్రమాలకు పాల్పడతారన్నారు. ఆయుర్వేద, హోమియా లాంటి వైద్యులందరూ "బ్రిడ్జికోర్సు" పరీక్షలో ఉత్తీర్ణతలు సాధిస్తే పూర్తిస్థాయి అల్లోపతి డాక్టర్లుగా వైద్యం చేసుకోవడానికి మార్గం సుగమం చేశారన్నారు. దీనివల్ల 7 ఏళ్ల ఎంబిబిఎస్ చదవడం కంటే, మిగిలిన వైద్య విభాగాలలో చేరేందుకు వీలు కల్పించడం శాస్త్రీయబద్ధమైన వైద్యవిధానాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు.

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ ప్రైవేటు వైద్యసంస్థలకు కొమ్ముకాస్తూ వైద్యాన్ని అపహాస్యం చేసే ఇటువంటి బిల్లును వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మానవత్వం కరువైన వేళ

ప్రజాశక్తి - కావలిరూరల్

మానవత్వం మాయమైపోతుంది. ఎంతటి కర్కశులైనా పార్థీవ దేహాన్ని చూస్తే చలించిపోతారు. బతికిన్నపుడే మనిషిని మనిషే స్వార్థంతో ద్వేషించుకోవడం సహజం, చనిపోయిన తర్వాత కాటికి రానీయకుండా ఓ మృతదేహాన్ని అడ్డుకోవడం ఘోరం. ఇలాంటి సంఘటనే కావలి మండలం కొత్తసత్రం పంచాయతీ, కరేటివారి పాలెంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతుని బంధువుల వివరాలమేరకు కొత్తసత్రం పంచాయతీలోని కరేటివారిపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన అరగల రత్నమ్మ(47) అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మృతిచెందింది. ఆమెకు భర్త తిరుపతి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమా రుడు ఉన్నారు. ఆమె మృతదేహాన్ని అంత్యక్రియలకు రుద్రభూమికి తీసుకెళుతుండగా అదే గ్రామానికి చెందిన జడ్డా వెంకయ్య అతని బంధువులు అడ్డుకున్నారని గ్రామస్తులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని రోడ్డుపైనే 2గంటలపాటు ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. ఎంత వారించినా శ్మశానం స్థలం మీదికాదు.. మీకు సంబంధంలేదని ఆ గ్రామస్తుడు చెప్పారన్నారు. ముం దు అంత్యక్రియలు నిర్వహిస్తే తర్వాత మాట్లాడుకుందామని మృతురాలి భర్త ఎంత ప్రాధేయపడినా కనికరించలేదు. రెండు గంటల పాటు మృత దేహం రోడ్డుపైనే ఉండ డంతో పక్క ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో కావలి రూరల్ పోలీసులు సమాచారం తెలుసుకుని సంఘటనా స్థలానికి వచ్చి సమస్యను పరిష్కరి ంచారు. దీంతో మృతదేహాన్ని శ్మశానానికి బంధువులు తరలించారు. ప్రస్తుతం సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది.


రోడ్డుపై మృతదేహంతో బంధువులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కలిగిరి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఉదయగిరి ఎంఎల్‌ఎ బొల్లినేని రామారావు అన్నారు మంగళవారం మండలంలోని ఏపినాపి పంచాయితీలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. నదులను అనుసంధానం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ప్రతిపక్షనేత పట్టిసీమను హేళన చేశారని అది ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందన్నారు. సుమారు రూ. 200ల కోట్లరూపాయలతో ఉదయగిరి నియోజకవర్గంలో ఫైబర్, నార్మల్ చెక్‌డ్యాంలను నిర్మించి నీటిని నిలుపుదల చేశామన్నారు. రాష్ట్రంలోనే ఏ నియోజ కవర్గంలోని చెయ్యలేని చెక్‌డ్యాంలను ఉదయగిరి నియోజక వర్గంలో నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎం ఆర్‌ఒ ఆఫీసు అండ్ ఎంపిడిఓ ఆఫీసు, ఇరిగేషన్ కమిటి సిబ్బంది, జిల్లా నాయకులు మెట్టుకూరి చిరంజీవిరెడ్డి, బొల్లినేని రామారావు, మండల నాయకులు మద్దెసాని వెంకటేశ్వర్లు, జెడ్‌పిటిసి కలిగిరయ్య, మండల కన్వీనర్ నరసింహులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ బొల్లినేని

చెరువుల పరిశీలన

ప్రజాశక్తి - కావలి రూరల్

మండల పరిధిలోని తాళ్లపాలెం, మన్నంగిదిన్నె, తుమ్మల పెంట చెరువులను మంగళవారం జెసి-2 వెంకటసుబ్బారెడ్డి, నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్ రావు, నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు , మండల టిడిపి కన్వీనర్ కోసూరి వెంకటేశ్వర్లులు పరిశీలించారు. రైతులు సాగు నీరు లేక పైర్లు ఎండిపోతున్నాయని జెసి-,2, బీద దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన వారు సోమశిల జలాలను చిన్నక్రాక బ్యాలెన్స్ రిజర్వాయర్ నుంచి కావలి చెరువుకు నీరు వచ్చే విధంగా కృషి చేసి అక్కడి నుంచి మండలంలోని పలు చెరువులను నింపుతామని హామీ ఇచ్చారు.


చెరువును పరిశీలిస్తున్న బీద, జెసి-2

కావలి ఎంఎల్‌ఎపై ఫిర్యాదు

ప్రజాశక్తి - జలదంకి

కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై మంగళవారం జలదంకి పెద్దచెరువు సాగునీటిసంఘం అధ్యక్షులు దేవరపల్లి కోటారెడ్డి జలదంకి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి చిప్పలేరు ద్వారా తాళ్లపాలెం చెరువుకు సాగునీరు విడుదల చేశారు. వారికి సాగునీరు అందకపోవడంతో ఎంఎల్‌ఎ సోమవారం జలదంకి చిప్పలేరుపై నిర్మించి ఉన్న ఫైబర్ చెక్‌డ్యాం గేట్లను తొలగించారని ఆయనపై ఫిర్యాదుచేశారు. జలదంకి ఎస్‌ఐని వివరణ కోరగా సాగునీటి సంఘం అధ్యక్షులు ఫిర్యాదు చేశారని సంబంధిత అధికారులు ఎవరో తమవద్దకు రాలేదని దీనిపై దర్యాప్తు చేస్తామని తెలిపారు.

సమస్యలపై నిలదీయాలని పిలుపు

ప్రజాశక్తి - కావలి

జన్మభూమి సభల్లో సాగునీరు, దోమలు, విలేజ్‌మాల్స్, ఉపాధిహామీ పనులు, పెన్షన్లు, తాగునీరు, భూపంపిణీ గురించి అధికారులను నిలదీయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధికల్పన, పేదలకు భూపంపిణీ. సాగునీరు ఇవ్వకుండా ఉండడం, దోమల మీద దండయాత్రతో దోమలతో దాడిచేయించరన్నారు. రేషన్‌షాపులు రద్దుచేసి విలేజ్‌మాల్స్ పెట్టడం, పెన్షన్ల గురించి, ఉపాధిహామీ పనులు పటిష్టపరచకుండా పథకానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కావలి కాలువ కింద లక్ష ఎకరాలకు నీరిస్తామని ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయాయన్నారు. దీని వల్ల కొంత ప్రాంతంలో కృత్రిమ కరవు నెలకొంన్నారు. పొదుపు మహిళలను, రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదన్నారు. తాగునీరు ప్రతి ఇంటికి ఒక క్యాను ఇవ్వడంలేదన్నారు. ఇలాంటి నిరంతర సమస్యలపై సమిష్టిగా ప్రశ్నించమని, నిలదీయమని వ్యవసాయ కార్మికుల సంఘం తరపున పిలుపునిస్తున్నామని తెలిపారు.

'జన్మభూమి - మాఊరు' సభలు

ప్రజాశక్తి - జలదంకి

బ్రాహ్మణక్రాక, జమ్మలపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. తహశీల్దారు రామ్‌ప్రసాద్ ఒక టీమ్‌గా బ్రాహ్మణక్రాకలో నిర్వహించగా ఎంపిడిఒ రవీంద్రబాబు జమ్మలపాలెంలో ర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పూనూరు భాస్కర్‌రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, చిట్టాబత్తిన మస్తాన్‌రెడ్డి, జమ్మలపాలెం సర్పంచ్ నక్కా మాధవరావు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న రైతులు

విద్యుత్ సరఫరా ఇవ్వాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - జలదంకి

పొలంలోని బోర్లకు విద్యుత్ సరఫరా నిలిపేయడంతో మంగళవారం మండలంలోని చిన్నక్రాక గ్రామ సమీపంలోని కావలి కాలువవద్ద ఉదయగిరి - కావలి రోడ్డుపై రైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము సాగుచేసుకున్న పంటలకు మోటార్ల ద్వారా సాగునీరు అందిస్తుంటే అధికారులు విద్యుత్ నిలిపా రన్నారు.

తమకు తక్షణం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని వారు కోరారు.

'ఆనం'అనుచరుల దూకుడు


డక్కా మల్లిఖార్జున పై కేసు పెడుతున్న మెప్మా సిఒ భాస్కర్(ఫైల్)

ప్రజాశక్తి-ఆత్మకూరు

మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆనం రామనారాయణ రెడ్డి సొంత అనుచరగణం సాగిస్తున్నదౌర్జన్యకాండ వ్యవహారాలు ఆయన రాజకీయ భవిష్యత్తుకు గుదిబండలా తయారవుతున్నాయి. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివద్ధి చేశాడనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే టిడిపి నాయకుల అవినీతి చేతివాటంతో సహా ఈ మధ్యకాలంలో ప్రభుత్వాధికారులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న వైనంతో రాజ కీయంగా ఆనం అప్రతిష్ట పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో సమాదానం చెప్పుకోలేని రీతిలో 'ఆనం' పరిస్థితి తయారైంది. అనుచరులపై పోలీసు కేసులు నమోదవుతున్న వైనంపై ఆనం అనుసరిస్తున్న విధానం మరింత వివాదాస్పద మవుతుండటాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించుకోవాల్సి ఉంది. ఆనంకు అత్యంత సన్నిహితంగా ఉంటున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న జహీర్‌పై దాడికి పాల్పడిన ఘటనలో జైలుపాలయ్యారు.

ఈ సమాచారం తెలియగానే ఆనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ చేరుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పోలీస్‌స్టేషన్ వద్దే ఉన్నారు. ఇందూరు వెంకటరమణారెడ్డి పై ఫిర్యాదు చేసిన జహీర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కౌంటర్ కేసు నమోదు చేసే వరకూ అక్కడే పట్టుబట్టి ఉండటం విమర్శలకు తావిస్తోంది. తీరా చూస్తే ,ఆకేసు నిలవదంటూ ఎస్‌పి పి.హెచ్.డి రామకష్ణ రెవెన్యు అసోసియేసన్ నాయకులకు భరోసా ఇవ్వడాన్ని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించుకోవచ్చు. ఈ ఘటన మరువక ముందే, ఆత్మకూరు మున్సిపాలిటీలో 22వ వార్డు కౌన్సిలర్ భర్త డక్కా మల్లిఖార్జున విధులు నిర్వహిస్తున్న మెప్మా సిఒ కష్ణపట్నం భాస్కర్‌పై దాడికి పాల్పడడం మరింత అలజడికి దారి తీసింది. భాస్కర్ ఫిర్యాదు చేసినా కేసు నమోదుకాకుండా ఉండేలా మున్సిపల్ అధికారులు ,పట్టణ టిడిపి నాయకులు పోలీస్టేషన్లోనే రాజకీయ పంచాయతీ చేశారు. అయినా ఆ ఉద్యోగి పట్టుబట్టడంతో కేసునమోదు చేశారు. అక్కడకూడా కేసు తీవ్రతను తగ్గించేలా చేసి ఆత్మకూరు పోలీసు అధికారులు జిల్లా



పోలీస్టేషన్ లో నాయకులతో మాట్లాడుతున్న ఆనం (ఫైల్)

అదికారుల నుంచి ఛార్జీ మెమోలు అందుకొని చేతులు కాల్చుకొనే పరిస్తితులు సష్టించుకొన్నారు.ఈ తతంగంలో ఎస్‌పి పి.హెచ్.డి రామకష్ణ అక్షింతలతో కేసు సెక్షన్లు మార్పుచేసి నిందితుడు డక్కా మల్లిఖార్జునని అరెస్టు చేసి,కోర్టుకు హాజరు పరిచి రిమాండుకు పంపారు. మెత్తంమీద జరుగుతున్న పరిణామలన్నీ ఆత్మకూరు టిడిపి నాయకుల ద్వారా ఆనం రామనారాయణ రెడ్డికి చెడ్డపేరును తెస్తున్నాయంటున్నారు.

'ఆనం' అనుచరుడికి కన్నబాబు చేయూత

ఆనం రామనారాయణరెడ్డి వర్గీయుడుగా డక్కా మల్లిఖార్జున చెలామణి అవుతున్నాను. ఈ నేపథ్యంలో డక్కా మల్లిఖార్జున మెప్మా సిఒ భాస్కర్ పై దాడి విషయంలో రిమాండ్‌పై జైలుకి వెళ్లాడు. మల్లిఖార్జున బైయిల్ కోసం ఆనం రామనారాయణ రెడ్డి గానీ, అతని అనుచరులు గానీ పట్టించుకోక పోవడంతో, ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి గూటూరు మురళీ కన్నబాబు ప్రత్యేకంగా చొరవ చూపి జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చేలా తోడ్పాటునందించారు. డక్కా మల్లిఖార్జున మంగళవారం సాయంత్రం జైలు నుంచి బయటకు వచ్చాడు. ఈ సందర్భంలో మాజీ టిడిపి మండలాధ్యక్షుడు దావా పెంచలరావు, టిఎన్‌యస్‌యఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగల్ యస్దాని ,టిడిపి నాయకులు తలపనేని శ్రీనివాసులు ,ప్రతాప్‌రెడ్డి ,ఓంకార్ ఉన్నారు.ఈ వ్యవహారం స్థానిక రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది.

యుటిఎఫ్ క్యాలెండర్ల పంపిణీ

ప్రజాశక్తి-ఎ.ఎస్.పేట

మండలంలో యుటిఎఫ్ క్యాలెండర్లను మంగళ వారం పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు వాసు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేయడం ఆన వాయితీగా వస్తోందన్నారు.ఈఏడాదికూడా క్యాలెండర్లను, ప్యాకెట్ పుస్తకాలను ఉపాధ్యాయులకు, విద్యావంతులకు, విలేకర్లకు అందజేశామన్నారు.ఉపాధ్యాయులకు పుస్తకం సౌలభ్యంగా ఉంటుందన్నారు. మండల కార్యదర్శి సుబ్బయ్య, గౌర వాధ్యక్షులు నాయబ్, జిల్లా కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ దీక్షలు

ప్రజాశక్తి-వింజమూరు

పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా సిఎం చొరవ తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ నాయకుడు పండిట్ అంబేద్కర్ మాదిగ పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం ఉపవాస దీక్షలు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ఒకలాగా, అధికారంలో లేనప్పుడు ఒకలాగా మాటలు మారుస్తున్నారని మాదిగ జాతిని మోసం చేస్తున్నారరని విమర్శించారు. నాయకులు గంగపట్నం రవి, రొడ్డా పీతరు పాల్గొన్నారు.

12న గంధోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఎ.ఎస్.పేట మండలం, రాజవోలులోని మహబూబ్ సుబాని దర్గా వద్ద ఈనెల 12న ఘనంగా గ్యార్మీ షరీఫ్ గంధమహోత్సవం నిర్వహించనున్నట్లు రాజవోలు ముస్లిం పెద్దలు మంగళవారం తెలిపారు. ఈ గంధోత్సవంలో ఫకీర్ల వాయిద్యాలు, మేళ తాళాలతో, భారీ విద్యుద్దీపాల వెలుగుతో గ్యార్మీ షరీఫ్ గంధోత్సవ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'జన్మభూమి- మా ఊరు' సభలలో

అర్జీల స్వీకరణ



మాట్లాడుతున్న సర్పంచి విజయభాస్కర్‌రెడ్డి


మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-ఆత్మకూరు

జన్మభూమి-మా ఊరు సభలు ఆత్మకూరు మునిసిపాలిటీలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. 13,14 వార్డులకు గానూ మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించారు. 22వ వార్డుకు పేరారెడ్డిపల్లి ఎంపిపి స్కూల్‌లో ప్రారంభమయ్యాయి. మునిసిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైస్ ఛైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 22 వార్డు పేరారెడ్డిపల్లిలో జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, మునిసిపల్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఏడాదిలో రెండు సార్లు రెండు దఫాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌లో అర్జీలిచ్చిన వారికి నూతన రేషన్‌కార్డులు, ఫించన్లు జన్మభూమి కార్యక్రమంలో అందజేశారు.ఎంఇఒ షేక్ నజీర్‌బాషా, 22వ వార్డు కౌన్సిలర్ ఢక్కా రమణమ్మ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్ : ఆత్మకూరు మండలం, నల్లపురెడ్డిపల్లి, చెర్లో ఎడవల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లి గ్రామంలో జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారి, జిల్లా అటవీశాఖాధికారి ఎస్. రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. ఆహార భద్రత, నీటి భద్రత, విద్యుత్తు భద్రత, గ్యాస్ భద్రత, పశుగ్రాస భద్రత, విద్యుత్తు భద్రత, రోడ్లు తదితర భద్రతల గురించి వివరించారు. రేషన్‌కార్డులు, ఫించన్లు తదితర వాటి కోసం అర్జీలను తీసుకున్నారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎఇ తిరుపాలయ్య, హౌసింగ్ ఎఇ శాంతి, ఎఇఓ కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, విఆర్ఒ లావణ్య పాల్గొ న్నారు. చెర్లోఎడవల్లి గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు తహశీల్దారు సుబ్బ య్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.

ప్రజాశక్తి-ఎ.ఎస్.పేట

ఎ.ఎస్.పేట మం డలంలోని పందిపాడు, పొనుగోడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్ర ామాన్ని నిర్వహించారు. మండల అధికారులు రెండు జట్లుగా ఏర్పడి ఓ టీంకు ఎంపిడిఓ వెంకట రమణయ్య, రెండో టీంకు తహసీల్దారు నాగరాజుల నేతృత్వంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. తహశీల్దార్; ఎంపిడిఒలు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడమే ఈ జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం పొదుపు గ్రూపులకు రుణ మాఫీ పత్రాలను అందజేశారు. ఎఒ శ్రీహరి, ఆర్‌డబ్లుఎస్ ఎఇ శ్రీనివాసులు, పిఆర్ ఎఇ శ్రీనివాసులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలువాయి : కలువాయిలోని నూకనపల్లి, తెలుగురాయపురం గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. నూకనపల్లిలో ఎంపిడిఓ సుగుణమ్మ, తెలుగురాయపురం తహసీల్దారు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించి అధికారులు, ప్రజలకు వివరించారు.


ఎఎస్‌పేటలో...

ముందుగా ప్రభుత్వం జన్మభూమి ప్రతిజ్ఞను అధికారులు చదివి వినిపించారు. అనంతరం పలు సమస్యలపై ప్రజలు అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహార పదార్థాలను తయారు చేసి ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వాటి ఆవశ్యకతను వివరించారు.

సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం : ఎంఎల్ఎ కురుగొండ్ల



బాలాయపల్లి : గర్భిణులకు సీమంతం

ప్రజాశక్తి - బాలాయపల్లి

ప్రజాసమస్యల పరిష్కారం ప్రభుత్వం లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మంగళవారం పిగిలాం, కామకూరు లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషా చేస్తామన్నారు. ప్రస్తుతం ఇస్తున్న కరెంట్‌కు అదనంగా రెండు గంటలు విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేదవారు ఆర్ధికంగా సామాజికంగా ఉండేందుకు సబ్సిడీ ద్వారా ప్రతి కుటుంబానికి రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు రావ్, మండలాధికారులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

పట్టణంలోని 1,2,3వవార్డుల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, ఆవార్డు కౌన్సిలర్లు ఆవుల ప్రహ్లాద్, కాంతారావు పాల్గొన్నారు.

వెంకటగిరి మండలంలో..

వెంకటగిరి రూరల్ :జన్మభూమితో సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపిడిఓ నాగమణి తెలిపారు. మండల పరిధిలోని కలపాడు, పాపమాంబపురంలో జన్మభూమి జరిగింది.. కలపాడు గ్రామానికి స్పెషల్ ఆఫీసరుగా ఎంపిడిఓ నాగమణి, పాపమాంబపురం గ్రామానికి తహశీల్దార్ స్పెషల్ ఆఫీసరుగా వ్యవహరించారు.

పెళ్లకూరులో..



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ దొంతు శారద

పెళ్ళకూరు మండలం తాళ్వాయిపాడు, శిరసనంబేడులలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పరసా రత్నం మాట్లాడుతూ ఈ జన్మభూమి కార్యక్రమం ఏకపక్షంగా జరుగుతుందని ప్రతిపక్షాల మాటల్లో వాస్తవం లేదన్నారు. ఇసుకను తరలించుకునే విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో వాకాటి నారాయణరెడ్డి , నోడల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ప్రత్యేకాధికారి నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో..

ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం మండలంలో మంగళవారం ప్రారంభమైంది. రేబాల హైస్కూల్ గ్రౌండ్‌లో భారీసభ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్ల విజయలక్ష్మి, తహశీల్దారు చొప్పా రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. కళాకారులు పాడిన జన్మభూమి గీతాలు, నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యం ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యాన గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ వేటూరి శివరామకృష్ణారెడ్డి, రేబాల సర్పంచ్ మల్లిక మస్తానయ్య, ఐకెపి ఎపిఎం సుమన, వ్యవసాయ అధికారిణి నీరజ, ఎఇలు శ్రీనివాసులురెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లురెడ్డి, విద్యుత్‌శాఖ ఎఇ వెంకటేశ్వర్లురెడ్డి, పలుశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం: సాంస్కృతిక ప్రదర్శనలు

ఇదేం మాయరోగం..

రోగులను బయటకు పంపి ఆ గదిలోనే సమావేశం

ధర్మాసుపత్రి సిబ్బంది తీరుపై విమర్శలు

ప్రజాశక్తి - బుచ్చిరెడ్డిపాళెం

జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పేదలకు వైద్యం గగనమవుతోంది. వైద్యసేవల పై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యశాలలో ఇటీవల సిబ్బందితో సమావేశం జరిగింది. వైద్యనిపు ణులు ఖాదర్‌బాష, హెచ్ ఇ ఆరోగ్యమేరి, సూపర్‌వైజర్లు, ఆశ వలం టీర్లతో సమావేశ మయ్యారు. రోగులకు కేటా యించిన గదిని వారి సమావేశానికి ఎంచు కున్నారు. అందులో చికిత్స పొందుతున్న వారిని బయటకు పంపి ఆ గదిలో సమావే శమయ్యారు. అత్యవసర సేవలు అవసరమైన వారికి వైద్యశాల వరండా లోనే సెలైన్లు సైతం కట్టారు. ఆసుపత్రి అధికా రుల తీరుపై మండ పడిన రోగులు పిహెచ్‌సి లో అందుతున్న వైద్యసేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనా రోగ్యంపాలై ఆర్ధికపరిస్థితి లేక ప్రభుత్వ వైద్య శాలకు వస్తే ఇక్కడి వైద్య సిబ్బం ది తీరు దారు ణంగా ఉందని రోగులు ఆరోపి స్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పిహె చ్‌సి సిబ్బంది బాధ్యతాయుతంగా నడుచు కునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వేచి ఉన్న రోగులు ↑



అరుగులపైన వైద్యం →



మాట్లాడుతున్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

పేదరికం లేని సమాజం కోసం కృషి

ప్రజాశక్తి - విడవలూరు

పేదరికం లేని సమాజం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని కోవూరు ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కొడవలూరు, విడవలూరులో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజాప్రతినిధులందరిని ప్రజలతో మమేకం అయ్యే విధంగా చంద్రబాబు జన్మభూమికి రూపకల్పన చేశారన్నారు. 80శాతం ప్రజలు సంతృప్తే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. అలాగే బడుగు, బలహీన మైనారిటి, బిసిల, కాపుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో కోవూరు మార్కెటింగ్ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, తహశీల్దారు బాలమురళి కృష్ణ, ఎంపిపి అలివేలమ్మ, చిమటా వెంకటేశ్వర్లు, సిడిపిఓ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విడవలూరు మండల టిడిపి కన్వీనర్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సత్యంరెడ్డి, చెముకుల శ్రీనివాసులు, చైతన్య పాల్గొన్నారు. కొడవలూరులో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణిలకు పోలంరెడ్డి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, జెడ్‌పిటిసి ఇరువూరు శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కురుగొండ్ల

పని చేసేవారికే గుర్తింపు

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్

పనిచేసే వారినే ప్రజలను గుర్తిస్తారని స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మంగళవారం తన నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వకర్త ,జిల్లాపరిషత్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఈప్రాంత నుండి గెలుస్తానని ధీమా వ్యక్తం చేయడం సరికాదన్నారు. ఈప్రాంతాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసిన తననే గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ఆత్మకూరులో తన తండ్రి ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రాంతంలో నేటికి కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో తనపై పోటీ చేసి చూడాలని సవాల్‌చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, టిడిపి పట్టణాధ్యక్షులు మంకు ఆనంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సదస్సు

గూడూరు: నెల్లూరులోని టౌన్‌హాల్‌లో గురువారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి కె. వెంకటేష్ తెలిపారు. మంగళవారం కార్మికులను సమీకరించేందుకు గూడూరులోని 132 /33 కెవి ఎస్ఎస్, ఎస్‌పిఎం, స్టోర్స్‌లలో కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి టాన్స్‌కో, జెన్‌కో , డిస్కంలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలోకి విలీనం చేయాలని సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనుభవాన్ని వయస్సును పరిగణలోనికి తీసుకుని దశల వారీగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు డిమాండ్లపై చర్చించేందుకు సదస్సు జరుగుతుందన్నారు. కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘ డివిజనల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎం. గురవయ్య, అసిస్టెంట్ సెక్రటరీ బి.



శ్రీనివాసులు, ట్రెజరర్ కె. రామచంద్రయ్య, స్టోర్ నాయకులు ఎం. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటో స్టాండు ప్రారంభం

నెల్లూరుసిటీ: స్థానిక 52వ డివిజన్ పరిధిలోని రంగనాయకుల పేటలో మంగళవారం రెండుఆటో స్టాండ్లు ప్రారంభించినట్లు సిఐటియు బాధ్యులు హయత్‌బాషా, సిపిఎం శాఖ కార్యదర్శి చాన్‌బాషా తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆటో కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు కె.అజయ్‌కుమార్, నగర కార్యదర్శి మురళీ హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు నూరుల్లా, సుబ్రహ్మణ్యం, రవికాంత్, మహేంద్ర పాల్గొన్నట్లు తెలిపారు. గోపురం వీధి, రైలు వీధి సెంటర్లలో స్టాండ్లు ప్రారంభయ్యాయని వివరించారు.



పనులను పరిశీలిస్తున్న డిఇఒ శ్యామ్యూల్

నేటి నుంచి సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

నేటి నుంచి ఐదో తేదీ వరకూ నగరంలో రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలు జరుగనున్నాయి. సుబేదారు పేటలోని సెయింట్ అన్స్ ఇంగ్లీషు మీడియం స్కూలు ఆవరణలోని పండిట్ జవర్‌లాల్ నెహ్రూ ప్రాంగణం కార్యక్రమాలకు వేదిక కానుంది. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యా శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో మంత్రులు అమరనాథ్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మేయర్ అబ్దుల్ అజీజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు.



మాట్లాడుతున్న సంఘ నాయకులు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి

జనవరి 4న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఆత్మీయ సదస్సు జరుగుతుందని ఎపి విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక జిల్లా ఛైర్మన్ పి. కృష్ణ తెలిపారు. దామవరపు చెన్నమ్మ స్మారక భవనంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంవత్సరాల తరబడి శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం విద్యుత్ మేనేజ్‌మెంట్ తుంగలో తొక్కిందన్నారు. ఎపి విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల రాష్ట్ర ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు దశల వారీ ఆందోళన చేస్తున్నామని చెప్పారు. కార్మికుల సమస్యలపై అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించినా ఫలితపం లేకపోయిందన్నారు. పోరాటం తప్ప మరో మార్గం లేదని తెలిపారు. విధి లేని పరిస్థితిలో జనవరి 27 నుంచి విద్యుత్ సంస్థల్లోని కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. దానిలో భాగంగా నాల్గో తేదన టౌన్ హాల్లో ఆత్మీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. సదస్సుకు రాష్ట్ర ఐక్య వేదిక ఛైర్మన్ కాశీ మధుబాబు, జనరల్ సెక్రటరీ బాలకాశి, కన్వీనర్ రమణమూర్తి హాజరవుతున్నారని తెలిపారు. జిల్లలోని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు సదస్సుకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దేవిక నాయకులు జి హారతి, పి. రామయ్య, చందు,సుమన్, హరత్‌వళి, సునీల్, సుధాకర్, సంజయ పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ఎస్‌బిఐ ప్యానల్ ఉద్యోగులందరూ 5న విజయవాడలో జరిగే ర్యాలీ, నిరాహారదీక్షలో పాల్గొనాలని ఎస్‌సి సెలెక్టెడ్ ప్యానల్ ఎంప్లాయీస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె అజ్మీర్ షా ప్రకటనలో తెలిపారు. నిరాహార దీక్ష ఉదయం 8కు ప్రారంభమవుతుందని తెలిపారు. హైకోర్టు తీర్పును అమలు చేయాలని, ప్యానల్ ఉద్యోగులందరికీ శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.

పారిశ్రామికవాడ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

కొత్తపట్నంలో రూ.282 కోట్ల రూపాయలతో 537 ఎకరాల్లో పారిశ్రామిక వాడ (మెగా లెదర్ క్లస్టర్) అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పరచడానికి చర్యలు తీసుకున్నామని జెసి ఇంతియాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్లో కెపిసిఎల్, ఎపిఎంపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవాడలో ప్రకృతికి క్షేమకరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాదరక్షలు,



అధికారులతో మాట్లాడుతున్న జెసి ఇంతియాజ్

దుస్తులు, పర్సులు, సంచులు, సూట్‌కేసులు, సంబంధిత ఉత్పత్తి కేంద్రాలు ఉంటాయన్నారు. దీని ద్వారా వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా నైపుణ్యం ఉన్న, లేని వారికి ఉపాధి అవకాశాలు ఏర్పడతా యన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు స్టై ఫండ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తా మన్నారు.

కార్యక్రమంలో కెపిసిఎల్ జనరల్ మేనేజర్ సంజీవరావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భూమిని పేదలకు పంచాలని వినతి

ప్రజాశక్తి - దగదర్తి

మండల పరిధిలోని తిరువీధిపాడు సర్వేనెంబరు 153 నుంచి 170 వరకు ఉన్న 110 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలంటూ గ్రామంలో నిర్వహిస్తున్న జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో తహాశీల్దారు జయప్రకాష్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వెంకమరాజు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ల నుంచి నిరుపేదలు, గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమికి ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని వారన్నారు. 43 ఎకరాలలో పేదలు జామాయిల్‌చెట్లు సాగుచేసుకుంటున్నారని ఆ చెట్లను రాజకీయనాయకులు నరికి సొమ్ముచేసుకుంటున్నా ఇంతవరకు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలులేవని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూమిలేని నిరుపేదలకు పట్టాలు మంజూరుచేయాలని వారు కోరారు.

కార్యక్రమంలో జడ్డా మస్తానయ్య, నెలతాటి శ్రీనివాసులు, గ్రామానికి చెందిన మస్తానయ్య, శ్రీరామయ్య, దొరబాబు, స్థానికులు పాల్గొన్నారు



రాజేశ్వరరెడ్డిని అభినందిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

రక్తదాతకు సన్మానం

ప్రజాశక్తి - కావలి

స్థానిక కనమర్లపూడి కోటేశ్వరరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి రక్తనిధి భవనంలో 50వ సారి రక్తదానం చేసిన సోము రాజేశ్వరరెడ్డికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాకారపు రవిప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఒ.వెంకటేశ్వర్లు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తన్నీరు మాల్యాద్రిలు మాట్లాడారు. 50వ సారి రక్తదానం చేసిన సోము రాజేశ్వరరెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసు కుని ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ వందసార్లు రక్తదానం చేయాలన్నది తన జీవితాశయం అని తెలిపారు. సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యులు ఆయనను శాలువాకప్పి సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

డప్పు కళాకారుల ప్రదర్శన

ప్రజాశక్తి - దగదర్తి

విడవలూరులోని ఈనెల 6, 7తేదీలలో సిపిఎం నిర్వహించే 23వ మహాసభలను జయప్రదం చేయాలని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుళ్ల శీనయ్య, జిల్లా అద్యక్షులు మందా మహేష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ఉలవపాళ్ల ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో అల్లూరు మండలంలోని సింగపేట, శ్రీరామ్‌నగర్ కాలనీల్లో ప్రదర్శన చేపట్టి విడవలూరులో జరిగే సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ



డప్పు వేస్తున్న కళాకారులు

నాయకులు మాట్లాడుతూ ప్రజలకు సమస్యలపై సిపిఎం ఎప్పడూ ముందుండి పోరాడుతుందన్నారు. ఉపాధి హామీ, అంగన్‌వాడీ, ఆశా వాలెంటీర్లు, తదితర సమస్యలకు ముందుండి పోరాడిందన్నారు. వేతనాలు, పింఛన్ల రావాల్సిన బెనిఫిట్స్ గురించి ప్రభుత్వంతో ఒత్తిడి తెచ్చేం దుకు ధర్నాలు చేపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఎం నిర్వ హించే మహా సభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-పొదలకూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు.. మండలంలోని దుగ్గుంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన అయిదో విడత జన్మభూమి–మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రూ.వెయ్యి కోట్లతో నీరు–చెట్టు పథకం ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులకు ఏడు గంటలు, గృహావసరాలకు 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి చంద్రన్న భీమా పథకం ద్వారా బీమా చేయించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయరంగం అభివృద్ధికి ఈ క్రాఫ్ విధానం ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా ఓడిఎఫ్ ఫైటర్స్‌కు జన్మభూమి రైడర్స్‌కు మధ్య పాఠశాల విద్యార్థులతో త్రోబాల్ పోటీని నిర్వహించారు. అనంతరం ఏకీకృత రుణ మాఫీ పత్రాలను, 43 పక్కాగృహాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కొనగలూరు గ్రామంలో రూ. పది లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, సిసి రోడ్డు, శ్మశాన వాటికలను, ఒట్లపాళెంలోని అంగన్‌వాడీ భవనాన్ని, ప్రారంభించారు. దుగ్గుంట పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎం.వి జయలక్ష్మి, డిడిఎన్‌డబ్ల్యు మదు సూధన్‌రావు, డిసిబిడబ్ల్యుఒ రాజేశ్వరి, తెలుగుగంగ ప్రత్యేక కలెక్టరు ప్రశాంతి, ఐటిడిఎ ఇడి కమలాకుమారి, బిసి కార్పొరేషన్ ఇడి వెంకటస్వామి, ఆర్‌డిఓ హరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మోపూరు శ్రీనివాసులరెడ్డి, తహాశీల్దారు నిర్మలా నందబాబా, ఎంపిడిఒ నాగేంద్ర బాబు, అగ్రికల్చర్ ఎడి నాగే శ్వరరావు, మండల ప్రత్యేకాధికారి కన్నయ్య, హార్టికల్చర్ ఎఓ ప్రేమలత, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డి.రఘు రామిరెడ్డి, షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ మనోహర్‌నాయుడు, టిడిపి నాయకులు సురేష్ కుమార్‌రెడ్డి, సుబ్బానాయుడు, వెంపులూరు పుల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.



శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి